PRAHLADA

(A Drama in 4 acts).





BY

DRONAMRAJU SITARAMA ROW.

మహాభారత నాటకము

(శాస్త్రీయనాటకము ననుసరించి వ్రాయబడినది) బాలకవి శేషావధాని

అగ్గయ్యపేట:—సంపత్కుమార వెంకటాచార్యులుగారిచే రచియింపబడినది

ఈ నాటకము ఒక్క రాత్రి ప్రదర్శించుటకు అనుకూలముగ వ్రాయబడినది.

ప్రత్యేకతలు:—శిశుపాలవధ, మయసభ, జూదము, ద్రౌపదీవస్త్రాపహరణము, శ్రీకృష్ణునిరాయబారము, భీష్ముని ఉపదేశము, యుద్ధము, అశ్వత్థామ పరాభవము, పాండవులు స్వర్గమున కేగుట, మున్నగు విషయములు చదివి తీరవలెను. చందురుడను నేరముచే దుర్యోధనుని సారథువును బూజించుచు దగ్గిని వేసుకుపోయి శ్రీకృష్ణుడు దుర్యోధనుని సారథులోనుంచుట, అసలు చందురుడు వచ్చినపిమ్మట దుర్యోధనుడు దిప్పు వచ్చి తిరిగి వచ్చి కూలోత్తుట, చేయవి ప్రసంగించి దండింపబోవుట, విష్ణుదూత లడ్డగించి వందుని విమానముపై నెక్కించుకొనిపోవుట, సీతారాముడను పంచముడు భక్తుడై శ్రీకృష్ణుని విగ్రహము బూజించుచుండ, దుర్యోధనుడు, ద్రోణుని ప్రోత్సాహమున నావిగ్రహము నదిలో బాఱవేయించుట, ద్రోణుడు పిలిచినరాక నందు డావాహింప నా విగ్రహమతనిచేతికి వచ్చుట, గంగ ద్రోణునితో కులముకంటె భక్తి యుత్తమమని బోధించుట. ఇంక ననేకక్రొత్త సంగతులు పట్టుపడగలవి. కడు భక్తిరసముగల ప్రదర్శనార్హమగు నాటకము. వెల 1-4-0

సంపూర్ణరామాయణము (4 వ కూర్పు)

ఇది బ్రహ్మశ్రీ గూడూరి కోటీశ్వరరావుగారిచే రచియింపబడినది. ఇప్పటికి అయిదు వేల ప్రతులు అచ్చుపడి అతిశీఘ్రకాలములో షుమారు నాలుగు వేల ప్రతులు ఖర్చుపడినవి. ఖర్చుపడుటకు కారణమేమనగా పాత్ర స్వభావమును మీరే కనుగొనుడు. ఇతర సంపూర్ణ రామాయణములవలెగాక, యీగ్రంథమునందు 58 కీర్తనలు (మట్లు) కలవు. చదివిన మీకే తెలియగలదు. భక్తిరసముగల నాటకము.

శ్రీకన్యకాంబవారి పాటలు. 0-5-0

వైశ్యుల 102 గోత్రముల వివరములున్న శ్రీకన్యకాంబవారిపాటలును గలవు.

చంద్రకాంత హరికథ. వెల 0—6—0

ఇది అయ్యగారి వీరభద్రదాసుగారిచే రచింపబడి, గ్రంథకర్తగారిచే రాజమండ్రి, పాలకొల్లు, నర్సాపురం, నగరా ప్రాంతమంతా హరికథ చెప్పబడి ప్రసిద్ధి జెందియున్నది.

హాస్యగ్రంథములు (ఒక్కొక్కటి అణా ఖరీదు)


అడపోపు	అడంగుల ముచ్చట్లు	కవుల కామరాజు
మగపోపు	ప్రయివేటు వకీలు	ఆడంగుల మీటింగు
కలివాన్త	రైలు చిత్రము	ముసలిమగడు, పడుచుపెండ్లాము
చిమ్మ	విచిత్ర స్వప్నములు	ధనము దైవము
అంతాగమ్మత్తు	భోగము నేరము	హాస్యపు పాటలు 0-6-0

భజనకీర్తనలు, పాటలు వెల 0-1-0

శ్రీ సీతారామాంజనేయ కంపెని, బుక్ సెల్లర్సు, బెజవాడ

శ్రీ

ప్రహ్లా[illegible]



ద్రోణంరాజు సీతారామారావుగారిచే

రచియింపఁబడినది

[illegible]

[illegible]

శ్రీసీతారామాంజనేయ కంపెనీ

[illegible]

శ్రీ[illegible] ముద్రణాలయము

ప్రథమ ముద్రణము

వెల 0-8-0


ఈ నాటకమున వచ్చు పాత్రలు.

-:o:-

1.	హిరణ్యకశిపుడు	దైత్యులు.
2.	హిరణ్యాక్షుడు	
3.	హయగ్రీవుడు —— మంత్రి	
4.	ప్రహ్లాదుడు — హిరణ్యకశిపుని కుమారుడు.	
5.	శ్రీహరి — వైకుంఠనాథుడు.	
6.	జయ	ద్వారపాలకులు.
7.	విజయులు	
8.	సనకసనందనులు — మునులు.	
9.	చండామార్కులు — గురువులు.	
10.	దేవేంద్రుడు — అమరలోకభర్త.	
11.	మఱియు- దైత్యభటులు - మొదలగు వారాయా సందర్భముల వత్తురు.	

స్త్రీలు.

లీలావతి. ....హిరణ్యకశిపుని భార్య.



ప్రహ్లాద.

ప్రథమాంకము.

రంగము:—(వైకుంఠము:- ద్వారముముందు జయ విజయులుందురు.
ప్రవేశము:—సనకుఁడు—సనందనుఁడు)

సన—(ముందుకునడచుచు) జయవిజయులారా! మీరు మమ్మేల వారించెదరు?

జయ—ఈకారణములన్నియు మీకేల! కార్యాంతరవర్తియై లక్ష్మీసహితుండై మందిరమున నున్నవాఁడు. ఆతఁడీవల కరుదెంచువరకును నుంటిరేని యుండుఁడు. లేదేనిపొండు. మీరు లోనికేగుటకు వలను పడదు.

సనంద—ఏమిది! సిద్ధులమైన మాయందింత నిర్దయముగాఁ బలికెద రేల!

విజ—నిరంతరమును శ్రీమన్నారాయణ చరణారవింద సన్నిధానమున మెలఁగు మాకు మీభయమేల?

సన—ఓయీ నీవు తొందరపడకుము. ఒకవేళ నీవు మమ్ము మందిరప్రవేశము సేయనిచ్చితివేని శ్రీహరి మిమ్ము దండించునని భయమందవలదు. ధరామరవేషధారులమైన మాకును నారాయణునకును భేదమానంతయు లేదు.. శంకింపక మమ్ముఁ బోనిండు.

(నడుచుచున్నాఁడు)

జయ—(వారించి) ఏమిది! ఈసాహసము. మమ్ములనతిక్రమించిపోవుచుంటిరి. మావాక్యములనాలించిమరలిపొండు. మాటలతోఁ జనరేని,

విజ—బలవంతముగ నవతలకుఁ బంపఁబడుదురు.

ప్రహ్లాద నాటకము.

సనంద — (కోపముతో) ఏమీ! గర్వము. మునులమగు మమ్మే భయ పెట్టుచుండిరా?

సన — అఖండతపోనిష్ఠాగరిష్ఠులమైన మునీంద్రులమని మీ రెఱిఁగియుండియు మమ్మిట్లువారించిన కారణమున మీరలు భూలోకమున దైత్యులై జన్మించెదరుగాక!

జయ-విజయ--హారి! హరీ. (మూర్ఛిల్లి తెలివినొందుదురు).

జయ — తాపసోత్తములారా! పిచ్చుకపైని జంబ్రహ్మాస్త్రమున్నట్లు మీకోపము మాపై వినియోగించితిరా! అక్కటా! మేమేమిచేయుదుము. గర్వాంధకారవ్యాప్తచిత్తులమై మిమ్మవమానించిన కారణమున మేము తగినఫలంబనుభవించితిమి.

విజ — భూసురోత్తములారా! కామక్రోధలోభములకు నిలయమైన దైత్యకులమునందా మేము జన్మించుట! హా! ఎంతకష్టము. మీవలన నానంతయు లోపములేదు. మహాత్ములగు మిమ్ముఁ బరాభవించిన కారణమున మాకిట్టిచింత వాటిల్లినది. మాయందుఁ గరుణార్ద్రహృదయులై యిట్లనుగ్రహింపుఁడు.

ఉ॥ మీకరుణావలోకన స • మేతులఁగా మముఁజేయ జిత్తముల్
దూకొనెనేని మాచనవుఁ • దోఁచక యీదగులోభమోహముల్
గైకొనిపుట్టుచోట నవ • కంజదళాక్షుని నామవిస్మృతిం
బైకొనకుండ వాననిశు • భంబగు మీఁదిమదీయజన్మముల్॥

(విష్ణుమూర్తి ప్రవేశించును)

విష్ణు — (తనలో) ఏమీ! కలకలము. (ఆలోచించి) సరే. తెలిసినది. తమ్మువారించినకతమున నీమునీంద్రులు జయవిజయులను శాపగ్రస్తులఁజేసినారు. (ఎదుటఁజూచి) ఇదిగో! సనకసనందనాదులు-(సమీపించి) మునీంద్రులారా! ఈసేవకుఁడు నమస్కరించుచున్నాఁడు.

(నమస్కరించును)

సన — లక్ష్మీకళత్రా! నీ దివ్యమంగళవిగ్రహసందర్శనమున మేము ధన్యులమైతిమి.

చం॥ పరమ తపోవిధూత భవ ♦ పాపులమై చరియించు మాకు నేఁ
డరయ భవత్పదాశ్రితుల ♦ కలిగి శపించిన భూరి దుష్కృతి
స్ఫురణ నసత్వ్రధైకపరి ♦ భూతులమై నిజధర్మహానిగా
నిరయము నొందఁగావలసె ♦ నేరము వెట్టక మమ్ముఁ గావవే॥

సన — దేవా! నీ భక్తులకు శాపమొసఁగి నీయెడల మహాపరాధము గావించితిమి. మమ్ము మన్నింపవలయును

విష్ణు — తాపసోత్తములారా! మీ కృపావిశేషము చేతనే నేను సత్కీర్తినందుచు నీ వైకుంఠమున నుంటిని. మదీయ ద్వారపాలకులగు జయ విజయులు మీయెడల నపరాధము గావించిన కారణమున దగిన శిక్షకుఁ బాత్రులైరి భృత్యులు సేయు నపరాధము స్వామిదే యగును గావున మీకు నే దమశిక్షకుఁ బాత్రుఁడనే మీరు నాకు దేవతలగుటఁ జేసి మీ కెవరేని యుపకారము జేసినచో నది నాకుఁ జేసి నట్లుగనే భావించెదను.

సనం — దేవా! ఎంతమాట వక్కాణించితివి.

సన —

ఉ॥ దేవగణాళికెల్లఁ బర ♦ దేవతవై తపరాగు నస్త్రివి
ష్టావళి కాత్మనాయకుఁడ ♦ వై వినుపొందిన నీకు నీవెగా
దేవత లెల్ల నన్యనధి ♦ దేవతలెరఁటె యెట్లు చోద్యమా
దేవ సమస్తపావన సు ♦ ధీజనతావన విశ్వభావనా॥

సనం — దేవా! ఈ జయ విజయులను మేము శపించితిమి

తే॥గీ॥ అలిగి యేము శపించితి ♦ మంతకంటె
బెడిదముగు నాజ్ఞసేయు న ♦ భీష్టమేని
జేయుమదిగాక సమధిక ♦ శ్రీదనర్పఁ
జేసి రక్షించెదేని ర ♦ క్షింపుమీశ।

సన — నీవెట్లానతిచ్చినను మాకు సంతోషమే! జయ విజయులయెడ మేమే యపరాధము గావించి యుంటిమని నీకుఁదోఁచినచో మమ్మైన నిచ్చవచ్చినట్లాజ్ఞాపింపుము.

విష్ణు—మహాత్ములారా! మీరిందుకుఁ జింతింపకుఁడు మీచే శాపతప్తులయిన యీ జయ విజయులు దైత్యులై జనియించి,

కం॥ దేవ జనావళీ కుపహతి
గావించుచు నిఖిల భువన ♦ కంటకవృత్తిన్
జీవించుచు నాయెడ సం
భావిత వైరానుబంధ ♦ భావులు నగుచున్॥

కం॥ ఆహవ ముఖమున నను నతి
సాహసమున నెదిరి పోరి చక్ర ♦ నిశితధారా
హతిఁ దెగి వచ్చెదరు
త్సాహమలర్పంగ నాదు ♦ సన్నిధికంతన్॥

సన / సనం } అట్లేయగుగాక! భగవంతా! ఇంక నేము పోయెదము. ఆజ్ఞనిమ్ము. [నిష్క్రమింతురు.]

విష్ణు—[జయ విజయులను జూచి] జయ విజయులారా! మునుల శాపము ననుసరించి మీర లసురగర్భమునఁ బుట్టవలసివచ్చినది. నేను సద్గుణుడనైయ్యును, విప్రవాక్యములను వారింపనైతిని. దైత్యులై నాకు విపక్షులై రణమున నాచే గూలి మూడుజన్మముల యనంతరము నాసన్నిధికి వచ్చెదరు. ఇక బొండు.

జయ / విజయులు } హా! [నేలఁగూలుదురు.] [తెరవాలును.]

రంగము:— [సముద్రతీరము;—ప్రవేశము. హిరణ్యాక్షుడు.]

హిర—(తనలో) నాతోఁ బోరఁ జాలిన పరాక్రమవంతుఁడీ ముల్లోకములయందును గానరాకున్నవాఁడు. వరుణుని కడకేగి నాతో రణం బొనర్పుమనియడుగ, నతండు నన్నుఁగాంచి, భయమంది,

"చం॥ మనమున శాంతిఁబూని నియమంబున సంగర ముజ్జగించియే
ననయమునున్నవాఁడ నిపు ♦ డాహవకేళిఁ బ్రింపరాదు నీ
ఘనభుజ విక్రమస్ఫురిత ♦ గాఢవిజృంభణముల్ గ్రహింపఁ జా
లిన ప్రతివీరుఁ డెవ్వఁడును ♦ లేడు ముకుందుఁడు దక్క-నెక్కడన్॥

అతడిప్పుడు వైకుంఠమునను న్నవాడు. అప్పటికేగు"మని చెప్పెను. కానిమ్ము. నేనిప్పుడు వైకుంఠమునకరిగి విష్ణునిఁ దాకెదగాక! (తొందరగా నడచుచున్నాఁడు.)

(నారదుఁడు ప్రవేశము.)

నార—(తనలో) ఆహా! హిరణ్యకశిపు హిరణ్యాక్షుల పరాక్రమవిజృంభణ మతిదారుణమైయున్నదే. హిరణ్యాక్షుఁడు త్రిలోకములయందున్న మహావీరులనందఱను జయించి, దర్పించి చరించుచున్నాఁడు. (ఎదుటఁగాంచి) ఇదిగో! దానవుఁడు. (సమీపించి) ఓహో! హిరణ్యాక్షుఁడా యేమి?

హిర—నారదమునీంద్రా! వందనములు.

నార—ఇప్పుడు నీ ప్రయాణమెక్కడికో యెఱుఁగవచ్చునా?

హిర...దేవా! మీకుఁ జెప్పరాని విషయములేమున్నవి. శ్రీహరిని రణమున నిర్జించి దైత్యకులమునకు సంతోషము గలుగఁ జేయఁదలంచి వికుంఠనగరమున కరుగుచున్నాఁడ

నార—(తనలో) ఈదురాత్మునకు శ్రీహరిని నిర్జించుటకే బుద్ధిపుట్టినది. వీనికి వినాశకాలము సమీపించినది. ఇప్పుడు శ్రీమన్నారాయణుఁడు రసాతలగతభూమి నుద్ధరించుటకు వరాహరూపమున రసాతలమున నున్నవాఁడు వీని నచ్చటకుఁ బంపెదగాక! (ప్రకాశముగా) దానవేంద్రా! నీవు సరియైనవానితోఁ బోరుటకు సంకల్పించితివి. నీ యుద్యమము బాగున్నది. ఇప్పుడా శ్రీమన్నారాయణుఁడు వైకుంఠమున లేఁడు.

చ॥ ఉరుభుజుఁడమ్మహాత్ముఁడు వి ♦ కుంఠపురంబున నేఁడు లేఁడు భూ।
భరము వహింప నాదికిటి ♦ భావము దాల్చి రసాతలంబునం।
దిరవుగ నున్నవాఁడట ♦ కేఁగఁగ నోర్వుదువేని నేఁగుమం।
దరయఁగఁ గల్గునీకు నసు ♦ రాంతకుతోడి రణంబవశ్యమున్॥

హిర—మునీంద్రా! ఇప్పట్ల శ్రీహరిజాడఁ దెలిపినారు మహోపకారమొనర్చితివి. ఇదిగో! నేనరుగుచున్నాను. [నిష్క్ర—]

నార — [తనలో] వీడిప్పుడు వరాహరూపుండగు హరిచే నేలఁగూలును. నేనును దూరమున నుండి యీ చిత్రమును జూచుచుండెదను. (యించుకనడచి) అదిగో! దానవుఁడు శ్రీహరిని గలసికొని యేదియో పలుకుచున్నాడు.

(తెరలో)

కం॥ ఘనసూకర మహాత్మక
వనరుహ సంభూతదత్త వర • దానమునం
గనిన రసాతలగతభువి
యనయంబును నాయధీన • మై వర్తించున్॥

కం॥ గొనకొని నీవీ ధరణిం
గొనిపోకుము విడుము కాక • గొనియేగెదవే
గొనియెద నీప్రాణముఁ గై
కొను నావచనములు నలఘు • కొననేమిటికిన్॥

నార — (తనలో) దైత్యుని వాక్యములకు శ్రీహరి ప్రత్యుత్తర మొసగకుండ నిజదంష్ట్రాగ్రభాగమున ధరణిని జలముపై ననాయాసముగ నిలిపి, దైత్యునిఁ బొడుచుటకుఁగాబోలు నిట్లు వచ్చుచున్నాడు. నేనా వైపున నిలచి చూచెదఁగాక. [నిష్క్రమించును.]

[వరాహరూపుఁడగు శ్రీహరియు హిరణ్యాక్షుఁడు ప్రవేశింతురు.]

శ్రీహరి — [దైత్యునిజూచి ఓరీ! నీవిఁక నెందుబోయెదవు?

మ॥ వినరా యోరి యమంగళాచరణ! యీ • ద్వృత్తిన్ ననున్ నీమదిన్
ననయంబున్ వనగోచరంబగు మృగం • బాచుం దలంతేర నే
ననయున్ వన్యమృగంబయూను బలినై • యేతెంచు నీలోఁటి ఈ
శునక శ్రేణీవధింతు నేఁడని మొనన్ • సోకోర్చి వర్తించినన్॥

ఈ ప్రలాపములుమాని రణమున నిలువుము.

హిర — ఈ బీరములేమి తెమ్ము త్రిలోకవిజయుఁడనగు నన్నెదిర్చి నిలిచెదవుగా! కటకటా నీయాయువు తీరినది. దైత్యకులమునకుఁ గన్నులపండువుగా నిన్నువధించెదగాక! (గద నెత్తుచున్నాడు.)

శ్రీహరి — ఆ! దురాత్మా! రమ్ము. రమ్ము.

చం॥ ననునెదురంగజాలినఘు ♦ నంబగుశౌర్యము ధైర్యముం బలం
బునుగలవేని నిల్వరణ ♦ భూమిని సింహితులైన వారికిం
గనుఁగవ భాష్పపూరములు ♦ గ్రమ్మగ మాన్పగనోపుదేని జ
య్యనఁజనఁబొమ్ము దానవకు ♦ లాధమ గర్జలు వేయునేటికిన్॥

హిర — ఏమంటివి! (ఎదుర్కొనుచున్నాడు)

(ఇరువురును దలపడి యుద్ధము సేయుచున్నారు)

[తెరలో]

మ॥ అనఘా యీ యధిజిష్ణు ఘోర రణమునందే ♦ వారాశిమగ్నంబనే
నసయాంబుల్ మహాదైత్యవేళయగుఁగా ♦ ధ్యాకాలమే తెంచినన్
ఘనమాయాబలశాలియైన దనుజున్ ♦ ఖండింపఁగా రాదుగా
వసనీవేళను ద్రుంపు సజ్జనహితప్రా ♦ ద్యోగరక్షుండవై॥

శ్రీహరి — [తనలో] వానిని వధించుటకు దేవతలు నన్నుఁ దొందరపెట్టుచున్నారు — [ప్రకాశముగా] ఓరీ దైత్యకులాధమా! దైత్యకుల మహారణ్యమహిత సందీప్తప్రభా శుక్రమైన మదీయచక్రమిదే నీ తలఁద్రుంచును ముఁగాక. [చక్రము ప్రయోగించును]

హిర — హా! (నేలఁగూలును)

(తెరవాలును)

రంగము: — లీలావతి మందిరము. [ప్రవేశము - లీలావతి.]

లీలా — [తనలో] ఆహా! నానాధుండు తపమున కరిగెనని తెలిసికొని దేవేంద్రుఁడు మాపురముమీదికి దాడివెడలివచ్చెను. పెక్కండ్రు దైత్యులు వానికి భీతిల్లి పాఱిపోయిరఁట. కొందఱు మడిసిరఁట. దైత్యుల కాజన్మవిద్వేషియగు నితఁడింక నేమి సేయునో తోఁచకున్నది. [ఎదుటఁజూచి] అడుగుల సప్పుడు వినవచ్చుచున్నది. ఎవరో వచ్చుచున్నట్లున్నారు.

[దేవేంద్రుఁడు ప్రవేశించును.]

దేవేం — [తనలో] రణరంగమునఁబడి కొందఱు రక్కసులు నాచేఁగూలి

నారు. కొందఱమరసైన్యములకు భీతిల్లి తమకాలికి బుద్ధిఁజెప్పినారు. ఇదియే సమయము. నన్ను వారించు వారెవ్వరును లేరు గావున దైత్యేంద్రుఁడగు హిరణ్యకశిపుని భార్యను బంధించుకొని పోయెదనుగాక! [లీలావతిని సమీపించుచున్నాఁడు]

లీలా—[లేచి తనలో] ఈతఁడెవ్వఁడై యుండును. దేవేంద్రుని వలెనున్నాఁడు. ఈతఁడిచ్చోట కరుదెంచుట కేమికారణమోగదా [చాటున కేగుచున్నది]

దేవేం—[లీలావతినిఁ జూచి] దైత్యరాజకుటుంబినీ! నన్నుఁజూచి నీవేల భయాందెదవు. నేనన్యుఁడనుగాను.

3 కీర్తన

లీలా—(తనలో) కానిమ్ము. ఇట్లుపలికెదగాక. [ప్రకాశముగా] ఓ మహాపురుషా! నీవెవ్వరవు? శుద్ధాంతసౌధమున కేలవచ్చితివి?

దేవేం—త్రిలోకనాథుండనగు నన్నెఱుఁగవా?

లీలా—శచీకళత్రుఁడవగు నింద్రుఁడవా? మన్నాథుండు పురమున లేని సమయమునవచ్చితివే. అయినను నాయొనర్చు పూజలఁగైకొనుము.

దేవేం—పూజలఁగైకొనుట కిదిసమయముగాదు. నేనువచ్చినపని ముందునెఱవేరవలయును.

లీలా—నీ వరుదెంచుటకుఁ గారణమెఱుఁగ వచ్చునా?

దేవేం—కారణమేమున్నది. ఇప్పుడు నీవు నావెంట రావలయును.

లీలా—అదేల!

దేవేం—దైత్యులందఱును నాకోడిపాఱిపోయిరను సంగతి నీవెఱుఁగుదువా? నీనాథుండు జగత్కంటకుండను సంగతి నీవెఱుఁగుదువుకదా ఇఁక నీకు జనించుబాలుఁ డెంతటి క్రూరుఁడగునో! ఇప్పుడు నిన్ను నాలోకమునకుఁ గొనిపోయి, నీగర్భము విచ్ఛిన్నగావించి శిశువును గూల్చి నిన్నువిడిచెద. ఇదియే నారాకకుఁ గారణము. జాగుసేయక రమ్ము.

లీలా—[తనలో] వీఁడెంత దారుణకార్యము సేయఁదలపెట్టినాఁడు. [ప్రకాశ

ముగా] మహేంద్రా! నీవు సమస్త ధర్మాధర్మ సంవేదివి. ఇట్టి యకార్యము సేయుట నీకుఁదగునని తోచెనా? ఎప్పుడోజనించు యీబాలుఁడు నీకుఁ గీడు సేయునని భయమొందితివి. చాలుఁజాలు. ఈమాటల నెవ్వరైన నొప్పుకొనరు. ఇఁక నీ దురభిప్రాయమును మానుము.

దేవేం---లీలావతీ! ఈమాటలతోఁ బనిలేదు. సత్వరముగ రమ్ము. కాలహరణమునకు సైపఁజాలను.

లీలా---అమరనాథా! ఏమిది! నాథుఁడు పురమున లేనిసమయమున వచ్చి సైన్యముల నుగ్గాడుటయేగాక నన్నుఁగూడ తోడికొనిపోవ దలంచితివి. ఇట్టి యకార్యము సేయవలదని నీకు బుద్ధి చెప్పువారు లేరైరా!

దేవేం---ఈమాటల కేమిలే! పద పద. [చేయిపట్టుకొని లాగికొనిపోవుచున్నాఁడు.]

[తెర లేచును-వనమునందుఁ బ్రవేశింతురు.]

లీలా---(నాథుని నుద్దేశించి) హా! నాథా! త్రిజగద్భయంకరా! నీవు లేని సమయమునఁ బురంబుఁ బ్రవేశించి యీదేవేంద్రుఁడు నన్నీడ్చుకొనిపోవుచున్నాఁడు నన్నురక్షింపవమ్ము. (ప్రకాశముగా) అమరనాథా! నీ వెంతయుఁ బౌరుషహీనమగు కార్యముఁ జేయుచుంటివి. శౌర్యపరాక్రమములుగలవాఁడవేని నాప్రాణేశ్వరుఁడు నగరమున లేని సమయము ననేలెంచెదవా? ఛీ! తలుపు తెఱచియున్న గృహమున శునకము ప్రవేశించిన చందమునఁ బ్రవేశించి యిట్టియకార్యము సేయుచుంటివి. ఈసమయమున నానాథుఁడున్నచో నీ మేనఁ జీవములుండునా? నీయమరలోకముండునా? నీలోకముపైకి నానాథుఁడు దండెత్తినప్పుడు నీబలమెంతవడగినది. నీశౌర్య మేయేటఁగలిసినది. కానిమ్ము. ఇప్పటికి దీసికొని పోదువుగాక! తపమునుండి నానాథుఁడు మరలివచ్చి యీవార్త వినినపిదప, నీవును, నీయమరులు నేమగుదురో చూచెదగాక!

దేవేం---ఈ బెదరింపుల కేమిలే! పద—పద—

లీలా — హా! (గట్టిగావిలపించుచున్నది)

(నారదుఁడు—ప్రవేశించును)

నార —(ప్రవేశించి)ఏమిదీ! స్త్రీయార్తనాదము వినవచ్చినది (ఎదుట జూచి) ఇదిగో! దేవేంద్రుఁడు లీలావతిని జెఱబట్టుకొని పోవుచున్నాడు (ఆలోచించి) సరే-కారణము తెలిసినది-(దేవేంద్రుని సమీపించి) దేవేంద్రా! ఏమియీ యకార్యము.

ఉ॥ స్వర్భువనాధినాథసుర ♦ సత్తమ వేల్పులలోన మిక్కిలిన్
నిర్భరపుణ్యమూర్తివిను ♦ నీతివిమానినిఁ బట్టనేలయీ
గర్భిణి నాతురన్ విడువు ♦ కల్మషమానసురాలు గాదునీ
దుర్భరరోషమున్ నిలుపు ♦ దుర్జయుఁడైన బలింపవైరిపై॥

దేవేంద్రుడిట్టి యకార్యము జేసెనని లోకము నవ్వునని యైనను దలంపక పోయితివే! చాలుఁ చాలు నీసాహసము. ఈమెనా విడువుము

దేవేం — మునీంద్రా! నన్ను మన్నింప వలయును. నేనొక దురభిప్రాయమును బూని యీమెను బంధించుకొని పోవుట లేదు.

ఉ॥ అంతనిధానమైనదివి ♦ జాధిపువీర్యము దీనికుక్షిన
త్యంతసమృద్ధినొందెడిని ♦ హాత్మకకాపురుఁదత్స్వసూతిప్ర
ర్యంతము బద్ధజేసిజని ♦ తాగ్భకువజ్రము ధారప్రవంచిని
శ్చింతుఁడనైతుదిన్ విమతు ♦ సద్ధము దానవరాజు వల్లభన్

హిరణ్యకశిపుని బెట్టుబాధలు నీవెఱింగియే యుంటివి కావున గృహాంతరంగుఁడనై నాయుద్యానమున కాఁతిమ్ము

నార — ఇంద్రా! ఎంతయజ్ఞానమున మునిగితివి, ఈమెగర్భమునయున్న బాలుఁడు నీచేఁగూలునని తలంచితివా!

శా॥ నిర్భీకుండు ప్రశస్తభాగవతుఁడున్ ♦ నిర్దోషజన్మాంతరా
విర్భూతాచ్యుత పాదభక్తినుహిమా ♦ విష్ణుండు దైత్యాంగనా
గర్భస్థుండగు బాలకుండుబహుసం ♦ గ్రామాన్యపాయంబులన్
దుర్భావంబునుఁబొంది చావఁడుభవ ♦ ద్రోహద్వివిభ్రాంతుఁడై॥

ఈమెగర్భమున నున్న బాలుఁడు శ్రీమన్నారాయణ భక్తుఁడై విల

స్త్రీ విఘ్నములనుద్ధరింపఁగలఁడు. నీనాతని విషయమును గూర్చి భయమందఁ బనిలేదు. కావున శంక విడిచి యీసాధ్వీమణిని విడువుము.

దేవేం---సంయమీంద్రా! నీవట్లు జెప్పిన నేనేమనఁగలను. భవదాజ్ఞననుసరించి యీమెను విడిచెదఁగాక - ఇంక నాకనుజ్ఞనిమ్ము.

(నిష్క్రమించును)

నార---(లీలావతినిఁజూచి) అమ్మా! లీలావతీ! ఇంక నీమనమున భయమువిడువుము నీయుదరమునఁ బరమభాగవతశేఖరుఁడైన బాలుఁడున్నాడు తపమునుండి నీనాథుఁ డరుదెంచువఱకును నీవు మదీయాశ్రమమున నుండుముగాక. నీకేకొఱంతయుఁ గలుగదు. నావెంటరమ్ము.

లీలా---మహాత్మా! నీవాక్యమున కెదురాడఁగలనా.

నార---సాధ్వీమణీ! రమ్ము. (నిష్క్రమించుచున్నారు)

ప్రహ్లాద.

ద్వితీయాంకము.

రంగము— [మందరపర్వతము, హిరణ్యకశిపుడు తపముసేయుచుండును [బ్రహ్మప్రవేశించును.]

బ్రహ్మ---[స్వగతము] త్రైలోక్య సంతాపకరమైన దైత్యుని తపోవిజృంభణమునకు దేవతలు సైరింపజాలక రక్షింపుమని నన్ను వేడికొనిరి. నేనిప్పుడీ దానవేంద్రునకు వలసిన వరముల నొసంగి ఈతని తపమును వారింపవలయును. [దైత్యుని సమీపించి] దైత్యేశ్వరా! లెమ్ము. లెమ్ము.

మత్తకోకిల.

ఓ సురారికులేంద్ర నీక్రియ • నుగ్రమైన తపంబుమున్
జేసిచూపిన వారులేరిక • జేయువారును లేరు నే
నీసమాధికిమెచ్చితిన్ విను • నీయభీష్టము లిత్తు నా
యాసమేటికి లెమ్ము లెమ్ము మ • హాత్మ కోరుము కోరికల్॥

హిర---[కన్నులు తెరచిచూచి] మహాత్మా! భారతీరమణా! [పాదములకు నమస్కరించి] ధన్యుడనైతిని.

బ్రహ్మ---హిరణ్యకశిపా! నీపరమ నిష్ఠాగరిష్ఠత్వమునకు నేనెంతయు మెచ్చితిని. నీవలెం దపము చేసినవారెవ్వరును లేరు

శా॥ దంశవ్రాతములుం బిపీలికలు మే • ధస్స్రావ్య రక్తంబులన్
శంశీర్ణంబులు సేసి పట్టినగా • శల్యావశిష్టుండవై
వంశచ్ఛన్న తృణావళీయుత మహా • వల్మీకమందుండియు
భ్రంశంబింతయులేక నీకు నిలువం • బ్రాణంబులెట్లుండెనో॥

ఉ॥ ఉత్సుకతన్ జలాన్నముల ♦ నొల్లక యీ [illegible] దివ్య సం
వత్సరముల్ శరీరమున ♦ వాయువులన్ [illegible] గివచ్చు నే
యుత్సవము [illegible] మము ♦ [illegible] శబ్దముల [illegible] నే
వత్సలతన్ [illegible] గదియు ♦ [illegible] కోరికలెల్ల [illegible] చ్చెదన్॥

హర — దేవా! వాగీశ్వరా [illegible] నీవు సమస్తభూతములకును నాథా [illegible] సమస్తదేవతలకును [illegible] నాయందు కృపాంతర [illegible] కలదేని యిట్లనుగ్రహింపుము.

శా॥ గాలింగుంభిని వహ్ని నంబువు [illegible] ♦ [illegible] దిక్కులన్
[illegible] బలభూ ♦ [illegible] మృగ
[illegible] నరాదిజంతుకలహా ♦ [illegible] సమస [illegible]
[illegible] మృత్యువు లేని [illegible] ♦ [illegible] వే॥

బ్రహ్మ — శా॥ [illegible] పుత్ర [illegible] ♦ [illegible]
మున్న [illegible] కోరరీ [illegible] ♦ [illegible]
[illegible] వెల్లనిచ్చితి [illegible] ♦ [illegible]
[illegible] ♦ భద్రదేశ [illegible]॥

హర — దేవా [illegible] [నమస్కరించును]

బ్రహ్మ — [నిష్క్రమించును]

[తెర వాలును]

రంగము — వైకుంఠము — [శ్రీమన్ విష్ణు [illegible] యుంచియుండును.
[దేవేంద్రుడు [illegible] ప్రవేశించును]

దేవేం — [[illegible]]

ఉ॥ ఎక్క [illegible] ♦ [illegible] మాధవు
డెక్కడి కేగె [illegible] ♦ [illegible]
దిక్కులనెల్ల [illegible] ♦ [illegible] దిక్కు [illegible]
[illegible] మేను [illegible] ♦ [illegible]

హే! దేవాదిదేవా! అనంతప్రభావా! బ్రహ్మవరముచేగర్వించి హిరణ్యకశిపుఁడు మమ్ముఁబెట్టుబాధలకుఁ వాళజాలకయున్నాము. ఆర్త త్రాణపరాయణుండవగు నీవుమమ్మరసి రక్షింపవలయును. నీవుదక్క మాకు వేరొండుదిక్కులేదు. నిరంతర దేవతారక్షణాబద్ధకంకణుఁడవైన నిన్నాశ్రయింపవచ్చితిమి.

విష్ణు---[లేచి]

మ॥ భయముం జెందకుఁడయ్య నిర్జరవరుల్ ♦ భద్రంబుమీకయ్యెడున్
జయముల్ లాభము భూతసంతతికిను ♦ సందర్శనప్రాప్తిన
వ్యయమై చేరు నెఱుంగుఁడుర్ దితిసుత ♦ వ్యాపారభాషావిప
ర్యయముల్ గాలము గూడఁజూపెదఁజనుం ♦ డందాక మీరోర్వలెన్॥

ఆ॥ శుద్ధసాధులందు సురలందు శ్రుతులందు
గోవులందు విప్రకోటియందు
ధర్మపదవియందుఁ దగిలినాయందువాఁ
డెన్నఁడింటిగునాఁడె హింసనొందు

దేవతలారా! కన్నకొడుకనియు, సుగుణమూర్తియనియు, వంశవి స్తారకుఁడనియుఁ దలఁపక యాతఁడు తనకుమారుఁడగు ప్రహ్లాదుని నెప్పుడుబాధించునో యప్పుడువానిని ద్రుంచెద.

శా॥ వేదోద్ధర్తనర ప్రసాదగిరముల్ ♦ పెడితెవాఁడై మిమున్
బాధంబెట్టుచు నున్నవాఁడనిమదిన్ ♦ భావింతు భావించినే
సాధింపందటిగాదు కాపునఁగమున్ ♦ సైరించితిన్ మీదటన్
సాధింతున్ సురలార నేనునమ్మఁడా ♦ శంకింపమీ కేటికిన్

దేవే---దేవా! కృతార్థులమైతిమి [నిష్క్రమింతురు]

(సంరనాలును)

[రంగము:- హిరణ్యకశిపుని కొలువుకూటము.]

ప్రవేశము:—హిరణ్యకశిపుఁడును-విప్రజిత్తు-హయగ్రీవుఁడు నమమంత్రులు.

హిర- -మంత్రీ! హయగ్రీవా! లోకులు నన్నుఁగూర్చి ఏమని చెప్పు కొనుచుండిరో కదా ?

హయ — దానవేశ్వరా! ఏమని చెప్పుకొనుచుండఁగ, ఇట్టి పరాక్రమ శాలి మా స్వామి నను జనించియుండలేదని చెప్పుకొనుచున్నారు.

హిర — నానామము విని దేవతలు భయమందుచుండిరా? యేతెలంచెదను.

హయ — అందుకు సందియమేమున్నది. ఏ సమయమున దమమీదకు నీవు దాడివెడలి వచ్చెదవోయని నిరంతరమును భయభ్రాంతులై వర్తింపుచుండిరి.

హిర — బాగు. బాగు. మంత్రులారా! ఎప్పటికైనను నాతమ్ముని జంపిన యా శ్రీహరిని కనుగొంచి పగదీర్చుకొనవలయును. కానిండు. ఆతఁడు బయలుపడకపోవునా? మీరు మునులను, సాధులను, భూసురులను వెదకి బాధింపుఁడు. యజ్ఞములకును, వేదములకును, భూదేవతా క్రియలకును, సమస్తధర్మములకును, నాతఁడే మూలము. కావున నేస్థలములయందు గోభూసుర వేద వర్ణ ధర్మాశ్రమములుండునో యాతావులకెల్ల మీరరిగి పాడుచేయుఁడు. అట్లుచేసితిమేని నాతఁడు బయలుపడును.

విప్ర — చిత్తము. దేవరయాజ్ఞ నిచ్చినచో మూఁడులోకములను నాశ కోలకుఁ దెచ్చెదము గాక,

హిర — (ఎదుటఁజూచి) ఎవఁడురా! అక్కడ! సేవకుఁడు.

సేవ — (ప్రవేశించి) దేవా! యేమిసెలవు?

హిర — [సేవకుని జూచి] ఓరీ! నీవరిగి ప్రహ్లాదకుమారుని జండామార్కుల సమేతముగాఁ దోడ్కొనిరమ్ము. బాలకుఁడేమి విద్యనభ్యసించెనో చూచుటకు నాచిత్తము తత్తరమందుచున్నది.

సేవ — (నిష్క్రమించి వెంటనే చండామార్కులతోను ప్రహ్లాదుని తోడను ప్రవేశించును.)

హిర — (కుమారునిగాంచి) వత్సా! ఇటురమ్ము.

ప్రహ్లా — (తండ్రిని సమీపించును.)

హిర — వత్సా! గురులు చెప్పినవన్నియు శ్రద్ధతోఁ జదివితివా? ఏమేమి పఠించితివి.

కం॥ అనుదిన సంశోషణములు
జనితశ్రమతాప దుఃఖ॰ సంశోషణముల్
తనయుల సంభాషణములు
జనకులకుం గర్ణయుగళ సద్భూషణముల్
పుత్రా! నీకెట్టుగది భద్రంబై యున్నది?
ప్రహ్లా—తండ్రీ!
ఉ॥ ఎల్లశరీరధారులకు సిల్లను చీకటినూతిలోపలం
ద్రెళ్ళక హీరునేనను మ తిభ్రమణంబున భిన్నులై ప్రవ
ర్తిల్లక సర్వముఁ నతని దివ్యకళామయుమెంచి విష్ణునం
గుల్లముఁజేర్చి తారడవినుండుట మేలు శాచరాగ్రణీ॥
హిరం—[ఆశ్చర్యముతో] ఆహా! ఏమిది! ఈకుమారుని కిట్టి వాక్యము లెవ్వరు నేర్పిరో కదా! విరోధి గూర్చిన పలుకు లీతని చిత్తమున నెవ్వరు ప్రవేశపెట్టిరి. బాలుర కేమి తెలియును. ఎవ్వరెట్లు పలుక మన్న నట్లు పలుకుదురు. [ప్రహ్లాదునిజూచి] తండ్రీ! నీవాక్యము లు నాకు వింతగానున్నవి.

శా॥ నాకుంజూడంగ జోద్యమయ్యెంగదా నాతండ్రి యీబుద్ధిరా!
నీకుఁ లోపలదోఁచెనో పరులు దు ర్నీతుల్ పఠింపిరో
మేకా తంబున భార్గవుల్ వలికిరో ఈ దానవ శ్రేణికిన్
వైకుంఠుండు కృతాపరాధుండతనిన్ వర్ణింప నిట్టికిన్॥
తనయా! ఇట్లు పలుకుట దేవతలను బాధించుటయనుకొంటివా? సిద్ధులను వేధించుట యనకొంటివా? మునులను బాధించుటయని తలంచితివా? యక్షకిన్నర గంధర్వాదుల నాశము నొందించుట యని భావించితివా? నాకు విరోధి యగువానిని హరియనియు గిరి యనియుఁ బలికెదవేల.
ప్రహ్లా—(చండామార్కులఁ గాంచి) మోహపర్యాలనంబు జేసికొని పగులు తానునెడి భేదమువిడిచి మహాత్ము లెవ్వనిని సేవించుచుం దురో యట్టి శ్రీహరికి నేను నమస్కరించెదను. పగులు తామనియె

డు భేదము వహించిన మహాత్ములు శ్రీమన్నారాయణుని దర్శింపఁ
జాలరు.

గీ॥ ఇనుమయస్కాంత సన్నిధి • నెట్లు భ్రాంతి
మగు హృషీకేశు సన్నిధి • నావిధమున
గరుగుచున్నది దైవయో • గమునఁ జేసి
బ్రాహ్మణోత్తమ చిత్తంబు • భ్రాంతమగుచు॥

శ్రీమన్నారాయణ చరణారవింద మకరందరసపానమున మాఱిగిన నాచిత్త మన్యథా చలింపదు.

చండా—ఛీ! మేము చెప్పిన దంతయు నేటిలోఁ గలిపితివి. ఏదేన్నటికైనా లేదు. మేము చెప్పినదాని నొకటైనఁ జెప్పక యేమియో తర్కవాక్యములఁ జెప్పుచు మేము తెలియ నంచుకొను నట్లొనర్చితివి. (హిరణ్యకశిపునిఁ గాంచి) దైత్యేశ్వరా! నీకుమారునకు మేము విరోధశాస్త్రములఁ జెప్పలేదు. నీకు విరోధియైన హరిని ప్రస్తుతిసేయు నీతనిని దండించినఁగాని వీలుపడదు. ఇందులకు నీవాగ్రహింపవలెను.

కం॥ ఈపాపిని జదివింతుము
నీపాదములాన యింక • నిపుణాత్మునిఁ జేకొ
గోపింతుము దండింతుము
కోపింపకుమయ్య దనుజ • కుంజరహరీ॥

హిర—(ప్రహ్లాదుని జూచి) గురువు లెట్లు చెప్పిన నట్లు చదువుకొనుము. అంతియేకాని నాకు విరోధియైన శ్రీహరిని జిత్తమునఁ జేర్చకుము.

చండా—దానవేంద్రా! ఈబాలుని మేము తోడ్కొని పోయెదము.
(నిష్క్రమింతురు.)

హిర—మంత్రులారా! మనకును వేళయైనది. రండు.
(నిష్క్రమింతురు)

రంగము:—హిరణ్యకశిపుని మందిరము:—ప్రవేశము-హిరణ్యకశిపుడు • లీలావతి-ప్రవేశము.

హిర—సతీమణీ! ఏమిది! మనకుమారుఁడు విరోధియగు శ్రీహరియందు

చిత్తము జేర్చినాడు. ఈతనికి బుద్ధి నెవ్వరు గరిపిరో కదా !

లీలా— ప్రాణేశ్వరా ! మనపురమునం గుమారునకు విరోధిశాస్త్రము బోధించుట కెవ్వఁడు సాహసించును. బాలుండగుటచే దెలియక యట్లు బలికియుండును, తగువిధమున బుద్ధిగఱపినచో నీతికోవిదుఁడగును.

హిర— చండామార్కులు బుద్ధిచెప్పి తోడ్కొనివత్తురని నుడివిరి. (ఎదుటజూచి) అదిగో ! మనమను కొన్నంతలోనే కుమారునమేతముగాఁ జండామార్కులు వచ్చుచున్నారు.

(ప్రహ్లాదసహితులై చండామార్కులు ప్రవేశము.)

చండా— (ప్రహ్లాదుని గాంచి) ప్రహ్లాదా ! మేము చెప్పినవన్నియు జ్ఞాపకమున్నవి కదా ! ఇవియన్నియు మీతండ్రియెదుట జెప్పవలెను.

ఉ॥ త్రిప్పకుమన్న మామతము ♦ దీర్ఘములైన త్రివర్గపాఠముల్
దప్పకుమన్న నేను మన ♦ దైత్యవరేణ్యుని మ్రోల నేమమున్
జెప్పిన నీతిగాని మఱి ♦ సెప్పకుమన్న విరోధిగీతులన్
విప్పకుమన్న గుట్టునుగు ♦ విష్ణుచరిత్ర కథావ్రజాలముల్॥
నీతండ్రికి నమస్కరింపుము.
(దానవేశ్వరుఁ జూచి) దానవేశ్వరా !

కం॥ శిక్షించితి మన్యములగు
పక్షంబులుమాని నీవి ♦ పారఁగుఁడయ్యెన్
రక్షోవంశాధీశ్వర
వీక్షింపుము నీకుమారు ♦ విద్యాబలమున్॥

హిర— (ప్రహ్లాదునిఁజూచి) వత్సా ! ప్రహ్లాదా ! ఇటురమ్ము.

లీలా— నాయనా ! నీవేమి చదివితివో వినుటకుం దత్తరమందుచున్న నీతండ్రిగారి చిత్తమునకు మోదమునుగూర్పుము.

హిర— [కుమారునిఁ జేరఁదీసి తొడపైఁ గూర్చుండఁబెట్టుకొని] తండ్రీ ! నిన్నుఁజూచి పెక్కుదినములయ్యెను. నీకు గురువు లేమిచెప్పిరి. నీవేమి పఠించితివి. నీవు చదివిన దానిలో నొక పద్యమును జెప్పి దానితాత్పర్యమును జెప్పుము.

శా॥ నిన్నున్ మెచ్చరు నీతిపారగులు హీనుల్ ♦ నీతోడి దైత్యార్భకుల్
గన్నారన్నియుఁ జెప్పనేర్తురుగదా ♦ గ్రంథార్థముల్ దక్షులై
యున్నా రెన్నఁడు నీవు నీతిని గుండా ♦ దంచున్ మహావాంఛతో
నున్నాఁడన్ ననుఁగన్న తండ్రి భవదీ ♦ యోత్కర్షముం జూపవే॥

ప్రహ్లా—తండ్రీ! నాచే గురువులనేకములు చదివించిరి. సకల ధర్మార్థ ముఖ్యశాస్త్రములను జదివితిని. చదువులలోనూమర్మ మెఱిఁగితిని.

మ॥ తను హృద్భాషల సఖ్యమున్ శ్రవణమున్ ♦ దాసత్వమున్ వందనా
ర్చనముల్ సేవయు నాత్మలో నెఱుకయున్ ♦ సంకీర్తనల్ చింతనం
బను నీతొమ్మిది భక్తిమార్గముల స ♦ ర్వాత్మున్ హరిన్ నమ్మి స
జ్జనుఁడై యుండుట భద్రమంచుఁ దలతున్ ♦ సత్యంబు దైత్యోత్తమా॥

హిర—[కోపముతో] ఛీ! ఏమిరా! నీవాక్యములు—[తొడపైనుండి దింపివేయును.]

చండ—తుదకు మాచదువు మఱచిపోయితివా! మాగౌరవము బాగుగనే నిలుపుచున్నావు.

ప్రహ్లా—తండ్రీ! ఆగ్రహింపకుము.

శా॥ అంధేందూదయముల్ మహాబధిరశం ♦ ఖారావముల్ మూకస
ద్గ్రంథాఖ్యాపనముల్ నపుంసకవధూ ♦ కాంక్షల్ కృతఘ్నావళీ
బాంధుత్వంబులు భస్మహవ్యములు లు ♦ బ్ధద్రవ్యముల్ క్రోడస
ద్గంధంబుల్ హరిభక్తివర్జితుల రి ♦ క్తవ్యర్థసంసారముల్॥

దానవేశ్వరా! ఇంకనువినుము.

సీ॥ కమలాక్షునర్చించు ♦ కరములు కరములు,
శ్రీనాథువర్ణించు ♦ జిహ్వ జిహ్వ,
సురరక్షకునిఁ జూచు ♦ చూడ్కులు చూడ్కులు,
శేషశాయికి మ్రొక్కు ♦ శిరము శిరము,
విష్ణునాకర్ణించు ♦ వీనులు వీనులు,
మధువైరిదవిలిన ♦ మనము మనము,

భగవంతు వలఁగొను ♦ పదములు పదములు,
పురుషోత్తముని మీఁది ♦ బుద్ధి బుద్ధి,
తే. గీ॥ దేవదేవునిఁ జింతించు ♦ దినము దినము
చక్రహస్తునిఁ బ్రకటించు ♦ చదువు చదువు
కుంభినీధవుఁ జెప్పెడి ♦ గురుఁడు గురుఁడు
తండ్రిహరి జేరు మనియెడి ♦ తండ్రి తండ్రి।

జనకా! విష్ణుభక్తివర్జితుఁడగు మానవుఁడు పశుతుల్యుఁడని తలంపవలయును.

సీ॥ సంసారజీమూత ♦ సంఘంబు లెచ్చునే,
చక్రిదాస్య ప్రభంజనము లేక,
తాపత్రయాభీల ♦ దావాగ్ను లాఱునే,
విష్ణుసేవామృత ♦ వృష్టి లేక।
సర్వంకషాఘౌఘ ♦ జలరాసు లింకునే,
హరిమనీషాబడ ♦ బాగ్ని లేక।
ఘనవిపద్గాఢాంధ ♦ కారంబు లడఁగునే,
పద్మాక్షనుతిరవి ♦ ప్రభలు లేక॥
తే. గీ॥ నిరుపమాపునరావృత్తి ♦ నిష్కళంక।
ముక్తిపథగాన వచ్చునే ♦ ముఖ్యమైన।
శార్ఙ్గకోదండచింతనాం ♦ జనము లేక।
తామరసనేత్రుసత్కృపఁ ♦ దానవేంద్ర।

హిర — ఓరీ! కులదూషకా! ఎన్నిబుద్ధులు నేర్చితివిగా?
(కోపముతోఁ జండామార్కులఁ గాంచి)

చం॥ పటుతరనీతిశాస్త్రచయ ♦ పారగు జేసెదమంచుఁ బాలునీ।
వటుఁగొనిపోయి వానికిన ♦ వర్థములైన విరోధిశాస్త్రముల్।
కుటిలతఁ జెప్పినాఁడవు భృ ♦ గుప్రవరాంశ నటంచు మిమ్ము నే।
గటకట బ్రాహ్మణాకృతివి ♦ గాక యథార్థపు బ్రాహ్మణుండవే।

ఛీ! నిను నే మానుంచినావని తలంచితిని. నేటికి మీగుణము తెలిసినది.

చండా॥ దానవేంద్రా! మావలన నొక్కింతయు దోషము లేదు. నీవకారణముగ మాపై నాగ్రహించిన మే మేమనఁగలము? నీపాదసాక్షిగ నీతని కేమము బోధింపలేదు. మేము నీకు మిత్రులమును, నీకృపకుఁ బాత్రులమును నైయున్నారము గాని నీకు శత్రులముగా? ఇయ్యది యీతనికి సహజముగఁ బుట్టినబుద్ధియే యైయున్నది. దీనికి మఱియొక విధమున ప్రతిక్రియ నాలోచింపవలయును.

హిర — (కోపముతో) ఓరీ! కుమారా! సప్తసముద్రముద్రితమైన యీ భూమండలమునగాని, తక్కిన లోకములయందుగాని నన్నెదిర్చి నిలుచువాఁడెవ్వఁడును లేఁడు. లోకపాలకు లందఱును నాకు వెఱచుచుందురు. అట్టిచో నాకు వైరియగు విష్ణుని నుతింపఁ జెదవేల! గురువులు చెప్పని యీ బుద్ధిని కెవ్వరు బోధించిరి. నా నామమును సేవింపుము.

ప్రహ్లా — తండ్రీ! ఇట్టిది యొకరు చెప్ప నవసరము లేదు.

ఉ॥ అచ్చపుఁ జీకటిం బడి గృ ♦ హంబున పుత్త్రులై పిసుగుమూత్రవిష్ఠులై
చచ్చుచుఁ బుట్టుచుం బొరలఁ ♦ జన్మత చెప్పనలవైన వారికిం।
వెచ్చరఁ బుట్టునే పగులు ♦ నెప్పుడు నైనను శ్రీనృసింహునే।
మెచ్చిననైనఁ గానలకు ♦ నేఁగిననైన హరిప్రబోధముల్ ॥

దైత్యేశ్వరా! వేయేటికి? సర్వశాస్త్రములందును శ్రీహరియే దైవమని చెప్పబడియున్నది. ఆ మహాత్ముని కృపావిశేషమును నాపాదింపఁ గాని సంసారసాగరమును మానవులు దాటఁజాలరు.

హిర — (కోపముతో కత్తిదూసి) ఓరీ! నిను జంపినను పాపము లేదు.

లీలా — [దానవేశ్వరుని బట్టుకొని] ప్రాణేశ్వరా! శాంతింపుము. కుమారుని తప్పులు క్షమించు భారము నీది కాదా!

హిర — నీదు కుమారుఁడా! ఇట్టివానిని వధించినను పాపము లేదు.

శా॥ అంగవ్రాతములోఁ జికిత్సకుఁడు ♦ దుష్టాంగంబు ఖండించి శే
షాంగశ్రేణికి రక్షసేయుక్రియ నీ ♦ యజ్ఞుం గులద్రోహి దు
ష్టంగుం గేశవపక్షపాతి నధము ♦ జంపింతు నిర్భ్రాం
తుంగా ఖ్యాతి జరించెదం గులము ని ♦ ర్దోషంబు గావించెదన్ ॥

లీలా—నాథా! మీ రాగ్రహించిన నీతనికి దిక్కేమి. నోరెఱుగని పసి వానిపై నింతయాగ్రహమా!

హిర—నీవీ విషయమున మాట్లాడవలదు. ఇక్కడనుండి పొమ్ము.

లీలా—[తనలో] ఈకుమారుని భగవంతుఁడు రక్షింపవలయును.

[నిష్క్రమించును.]

హిర—(ప్రహ్లాదుని విలోకించి, ఓరీ! హరిచింతనము మానవా?

ప్రహ్లా—తండ్రీ! ఏమిమాట! శ్రీహరిభక్తివర్జితమైనజన్మ జన్మకాదు. సమస్త సంతాపములను బోగొట్టునదియు సకలభాగ్యముల నొసగునదియు, శాశ్వతానంద పదవి నొసంగునదియు, నగు శ్రీహరిభక్తిని విడుచుటకు నాచిత్తమెట్లు సమ్మతించును. నీవుగూడ నిట్టియకారణ క్రోధము విడిచి నీచిత్తము హరిపై జేర్పుము.

హిర—(కోపముతో) దుర్మతీ! నాకుగూడా బోధ జేసెదవా? ఔరా! గ్రుడ్డువచ్చిపిల్లనెక్కిరించినట్లున్నదే! ఛీ! ఇఁక నిన్ను బ్రదుకనీయరాదు (ప్రక్కనున్న దైత్యులనుజూచి) దైత్యులారా!

శా॥ క్రోధుం డైపినతండ్రి జంపినహరిన్ ♦ క్రోధించి చిత్తంబులోఁ
పీడ జేయఁగ భక్తుఁడు భగిరహారికిన్ ♦ విద్వేషికిన్ భక్తుఁడౌ!
యోహోయిక్కట ప్రాణవాయువులు పీ ♦ లొప్పించుచున్నాడు నా
తోడన్ వైరము వట్టినిట్టిజనక ♦ ద్రోహిన్ మహిం గంటిరే॥

మీచిత్తమువచ్చినట్లీతని శూలములచేఁ గ్రుచ్చియు, గుఠారములచే నొప్పించియు శిక్షించి యీతనిమతమును ద్రిప్పజూడుఁడు. నాయెదుటనుండి తీసికొనిపొండు.

[దైత్యులు ప్రహ్లాదుని దొడ్కొని పోవుచున్నారు]

ప్రహ్లా—శ్రీహరి! రక్షింపుము. పన్నగశయనా! నీవే శరణము

[నిష్క్రమించును]

హిర—[తనలో] ఇప్పుడైనను గుమారుఁడు తనమతమును విడువఁడా

[తెరలో]

హరినామచింతనము మానెదవా లేదా?

హిర.—అహహో! రాక్షసులు వానిని దండించుచున్నారు.

[తెరలో]

ఓరీ! రాక్షసకింకరులారా! మీ బెదరింపులకు నేను బెదరువాడనుగాను. శ్రీహరి కృపచే నిసుమంతయు నాపైన మీ శూలములుగాని కుఠారములుగాని యేమియుఁ బనిసేయవు.

హిర.—[ఎగాదిగజూచి] ఏమిది! ఆశ్చర్యముగనున్నది. రక్కసుడెంత దండించినను శ్రీహరిస్మరణము విడువకయున్నాడు. అదియుంగాక,

చ॥ పలువురు దైత్యుల్ గూడి మన ♦ బాలుని దేహము నేకమాత్రముం ।
నొలియదు శూలఘాతముల ♦ నుగ్గొనరించెదరు శస్త్రసంఘముల్ ।
నలియదు దృష్టివైభవము ♦ దుష్టముగాను ముఖేందుకాంతియుం ।
బొలియదు నంతరంగమును ♦ పుష్టిగఁ బట్టగ దీనభావముల్ ॥

నిశాచరులాతనిం బాధించుచుండఁగాఁ లక్ష్యముసేయక శ్రీహరి నుతించుచుండెనుగాని కన్నుల బాష్పములైనఁ జెమర్చుటలేదు.

చండా.—(ఏకాంతముగజూచి తనలో), ఆహా! ఈ ప్రహ్లాదుని చర్య యతివిచిత్రముగనున్నది. రాక్షసులెంతగా బాధించుచున్నను గదలకయున్నాడు.

ఉ॥ పాఱఁడు లేచి దిక్కులకు ♦ బాహువులో ద్రుడంబు ధరాళిలో ।
దూఱఁడు ఘోరకృత్యములని ♦ దూరముఁజేయఁడు శ్రీనివాసు నామమున్ ।
జీరఁడు మాతృసంఘమును ♦ సెందవడు సర్వ గృహాంబుజాళికిన్ ।
దాఱఁడు కావ రేయనఁడు ♦ తాపసునో దయాళుఁ కేవలుండొకో ॥

(దైత్యభటులు ప్రహ్లాదునితోఁ బ్రవేశింతురు)

దైత్యభ.—(హిరణ్యకశిపునిఁ జూచి) దైత్యేశ్వరా? నీయానతి ననుసరించి పెట్టవలసిన బాధలన్నియు బెట్టితిమి. శూలములచే బొడిచితిమి. ఏనుగులచేఁ ద్రొక్కించితిమి. జలమునఁ బడవేసితిమి. కొండపైనుండి క్రిందికి ద్రోసితిమి. నాగాస్త్రయత్నము లన్నియు వ్యర్థములైనవి. హరిభక్తి విడువడు. ఇఁకపై మీచిత్తము.

ప్రహ్లా.—శ్రీహరీ! శ్రీహరీ!

హిర.—(తనలో) ఏమీ! ఈ యద్భుతము.

ఉ॥ శూలములన్ పిశాచకులు ♦ స్రుక్కఁగ దేహము నిగ్రహింపఁగా ।
బాలుఁడు నేలపైఁ బడఁడు ♦ పాఱఁగఁ జూడఁడు తండ్రి నైననా ।
ఏలికివచ్చి చక్రధరు ♦ పక్షము మానితినంచుఁ బాదముల్ ।
ఫాలముఁ బోఁక ద్రొక్కఁడన ♦ పాఁగుట నొక్కట కేమి హేతువో ॥

కావున్న ఇంతమాత్రమున నేనధైర్యము వహింపరాదు [దైత్యులనుజూచి] భటులారా! పాములవానిని దోడ్కొనిరండు. విషసర్పముల చేవీనిని గఱపించెదగాక.

దైత్యభ—[నిష్క్రమించి వెంటనే పాములవానితోఁ బ్రవేశము]
పాము—[హిరణ్యకశిపుఁ గాంచి] దండాలండి ప్రభువులూ
హిర—ఏమిరా! నీదగ్గఱ మేలయిన విషసర్పములున్నవా!
పాము—చిత్తము బాబయ్య, మొగల్ తాచు, మల్లెతాచు, పెంజేర కట్ల పురుగు, నాగుపాము ఇయ్యేంటమోటి. అన్నికాలు గూడా ఉన్నాయి.
హిర—ఈ ప్రహ్లాదకుమారుఁడు హరిభక్తిని విడువకయున్నాఁడు. వీనిని విషసర్పములచేఁ గఱపించి యమసదనమునకు ద్రిప్పుము.
పాము—అదెంతపనిదొరా! [ప్రహ్లాదునిఁ జూచి] ఏం ప్రహ్లాదుఁడా! హరి భక్తి వొదలవా యేంటి సూసావా? యీ మొగలితాసు. కాటేసిందం టె మూడునిముసాల్లో ప్రాణ లెగిరిపోతాయి, సూస్కో తమాసామరి
ప్రహ్లా—ఏమిరా! యీ బెదరింపు. నీవు స్వామిఆజ్ఞను నెఱవేర్పుము.
పాము—ఓరబ్బో! ఏమి! ఈ ధైర్యము సూసుమఱి ఇదిగో త్రాసుపు నొదుల్తాపుండా [మీదకు వదలును]
ప్రహ్లా—శ్రీహరీ! శ్రీమన్నారాయణా!
పాము—ఏంటిది! పాముకాటేసినను భయపడకుండా వుండాడే [వేరొక పామునుదీసి] ఈ పామునుసూడు ఇదిసిప్రాణం తీస్తుంది. [కఱపించును]
ప్రహ్లా—జగద్రక్షకా, లక్ష్మీకళత్రా! భక్తుడను గాపాడుము.
పాము—[హిరణ్యకశిపుఁజూచి] దొరా! మీపుత్రుఁడు మాయమంత్ర శాసనుడులాగున్నాఁడు. మాపాములేమి సెయ్యడం లేదు.
హిర—అట్లయిన నీయొద్ద గరళమున్నచోఁ ద్రావింపుము.

పాము—[గిన్నెలోని విషము బోసి ప్రహ్లాదునికిచ్చును]

ప్రహ్లా—[హరినుద్దేశించి] హే భగవంతా! నీకై నేనీ విషము త్రాగు
చున్నాను. రక్షించు భారము నీది. [త్రాగును]

హిర—[తనలో] ఈ విషము వానికి యొకింత నేమియు బనిసేయు లేదు. ఆహా!

ఉ॥ మ్రుంచితి నాగులన్ గరిమ ♦ మొత్తితి శైలతటంబులందు ద్రొ
బ్బించితి శస్త్రరాజిఁ బొడి ♦ పించితి మీఁద గజేంద్రపంక్తి ద్రొ
క్కించితి ధిక్కరించితి న ♦ దంచితి ఘోరదవాగ్నులందుఁ ద్రో
యించితిఁ బెక్కుపాట్లనిడి ♦ యుంచితిఁ జావఁడిదేమిచిత్రమో॥

చ॥ ఎలుఁగడు జీర్ణమైనయది ♦ తెల్వగ భర్తలు లేక శాఖలం
దరుగను నైజతేజమున ♦ దగ్ధము జాడ్యము లేదు మిక్కిలిన్
మెఱయుచు నున్నవాఁ డితఁడు ♦ మేషము దైన్యము నొందడీక నీ
కెఱుఁగఁగ నంతు వేసతి ♦ దివ్యమునీంద్ర ప్రభావమో గదా॥

నాయనా! హిరణ్యకశిపుఁడను గ్రహముగ నే భావించుచుంటిని.
గాని మోక్షమునకైన నేను సేయుచుంటినని చెప్పను. ఈనాఁటి శిక్ష
ధము నాకు మృత్యువునకుఁ గారణముగా దోచుచున్నది. [విచారించును.]

చండా—దైత్యేశ్వరా! సకల దేవతలును నాపుత్రులై కొలువ ధరాతల
మేలు నీకీ కుమారునికై చింతించనేల?

శా॥ వక్రుండైన జనున్ వివేకగురు నే ♦ వంజేసి మేధావిగా
సక్రీతిన్ విలసిల్లఁజేయదగు యా ♦ శాస్త్రోక్తి బాలకున్
శక్రద్వేషణ బద్ధజేయుము మునున్ ♦ జాలి పుత్రస్నేహమున్
శుక్రాచార్యుని పుత్రులంత కిడుదున్ ♦ సుశిక్షితుం జేయుడున్॥

ఇంతియకాక యితండు మహాత్ములగు రాజుల కుపదేశించదగిన ధర్మా
ర్థకామంబుల నీతని కుపదేశింపుచు, హరినామస్మరణంబునుండి యీతని
చిత్తమును త్రిప్పి బ్రాహ్మణ్యంబుఁ జేర్తుము. నీవు చింతవిడువుము.

[ప్రహ్లాదుని జూచి] ప్రహ్లాదా! మా వెంట రమ్ము. [ప్రహ్లాదుని
తోడ్కొని నిష్క్రమించుదురు.]

హిర—కానిమ్ము నేను సహించెదఁగాక! [నిష్క్రమించును.]



ప్రహ్లాద.

తృతీయాంకము

రంగము:—[పాఠశాల - ప్రవేశము - శంబరుడు—చిత్రకర్ణుడు. మొదలగు బాలురు]

శంబ—చిత్రకర్ణా! మన ప్రహ్లాదుని సౌభాగ్యలక్ష్మియు నలివిచిత్రముగనున్నవి ఈతని ప్రభావముకూడ నత్యద్భుతముగనున్నది. దైత్యులయందుండ వలసిన లక్షణములీతనియొద్ద గానరావు.

చిత్ర—సుగుణములన్నియు నొకముద్దగాజేరి యీతనినాశ్రయించినవని చెప్పవచ్చును. ఆహా! ఈతని గుణములు వేనోళ్ళ బొగడ వలయును. సమస్తభూతముల యాతడు సమభావముంచి వర్తించును. పెద్దలెవ్వరైనం దనకుం గానిపించినచో సేవకుని చందమున నమస్కరించుచుండును. పరకాంతలను దల్లులచందమున భావించుచుండును దీనజనముల రక్షించుటకు నిరంతరమును బ్రయత్నించుచుండును. మనలను తనసహోదరుల చందమునం జూచుచుండును. ఎప్పుడును నసత్యమునకు, తనహృదయమున స్థానమీయఁడు.

శంబ—ఇదియ తయు నట్లుండును. ఇంతకన్న విశేషము మఱియొకటికలదు. సకలవిద్యలను గలిగినవాఁడయ్యును గర్వమెరుంగడు. సమస్తవిషయముల నాకళింపగలవాఁడయ్యును ఇంద్రియముచేతఁ బట్టుబడకుండెను. బలము యౌవనము, భాగ్యము విలసిల్లుచుండినవాఁడయ్యును కామక్రోధాదులకుఁ జిక్కకొనకుండెను [ఎదుటజూచి] అదిగో! ప్రహ్లాదుండరుదెంచుచున్నాఁడు.

[ప్రహ్లాదుడు ప్రవేశించుచున్నాడు]

ప్రహ్లా— (ప్రవేశించి తోడిబాలురఁ జూచి)

ఉ॥ బాలకులార రండు మన ప్రాయపుబాలురు గొందఱుర్విపై ।
గూలుటఁ గంటిరే గురుఁడు క్రూరుఁడు నర్థచయంబునందు దు ॥
శ్శీలత నర్థకల్పనము జేసెడి గ్రాహ్యము గాదు శాస్త్రమే ।
మేలెఱింగించెదన్ వినిన మీకు నిరంతర భద్రమయ్యెడిన్ ॥

మన గురుఁడు మనకు బోధించు శాస్త్రములన్నియు ముక్తిలభింప జేయునవిగావు. ఈతని వాక్యముల ననుసరించిన మనకు బాపమే గాని పుణ్యముగాదు. కావున నాయందభిమానము మీకు గలదేని నా వచనముల శ్రద్ధతో వినుఁడు. నా యుపదేశము గైకొనుఁడు.

శంబ— (తక్కిన బాలురను జూచి) స్నేహితులారా! ప్రహ్లాదుని వాక్యముల వినుచుంటిరా! ఇంకమన కాతఁడే గురుఁడు. ఆతండే గురుఁడు. మన మాతఁడేది చెప్పిన నది విందము మనలను గురువు. గురువులిచ్చిన గ్రంథములన్నియు నొకమూల బారవేయుము.

[బాలురందరును తమపుస్తకములను పార వేయుదురు]

చిత్ర— ప్రహ్లాదా! మేమిఁక గురుని యొద్దఁ జదువము. మాకు నీవే గురుఁడవు. నీవు చెప్పినటు నడుచుకొందుము. మాయందుఁ గృపావంతుఁడవై మాకు ముక్తిమార్గము నుపదేశింపుము.

ప్రహ్లా— అందఱును నొక్కసారి శ్రీహరి నామమును స్మరింపుఁడు.

(అందఱును శ్రీహరీ! శ్రీహరీ యని కేకలు వేయుదురు)

ప్రహ్లా— బాలకులారా! సకలజన్మముల యందును మానవజన్మ మెత్తుట యతిదుర్లభము. దానికి శతవర్షపరిమితమై జీవితకాలము స్వల్పమై యున్నది. అందు రాత్రిరూపమునఁ గొంతయు, వ్యవహారాదికంబులఁ గొంతయు, బాల్యయౌవన కౌమారకములయందు గొంతయు గడచిపోవుచున్నది. తక్కిన కాలమందు నింద్రియములచేఁ బుట్టినవి కామక్రోధలోభమోహమదమత్సరములను పాశముచేఁ బంధింపఁబడి యిటునటు కదలఁలేక ధనధాన్య పుత్రమిత్ర కళత్ర బాంధవజనములు నిత్యమని భావించి యజ్ఞానాంధకారమున మునిఁగియున్న

మానవుఁడు భగవంతుఁడు శ్రీమన్నారాయణునిఁ గాంచఁ జాలఁడు.

శంబ — మిత్రులారా! వినుఁడు ప్రహ్లాదుని వాక్యము లెట్లున్నవో! ప్రహ్లాదా! మాకు సద్బోధ గావించి మమ్ముద్ధరింపుము.

ప్రహ్లా — హితులారా!

సీ॥ కంటిరే మనవారి ♦ ఘనులు గృహస్థులై
విఫలులై కైకొన్న ♦ వెఱ్ఱితనము
భద్రార్థులై యుండి ♦ పాయరు సంసార
పద్ధతి నూరక ♦ పట్టువడిరి
కలయోనులందెల్ల ♦ గర్భాద్యవస్థల
బుట్టుచుండు దేహియై ♦ పుట్టుచుండు
దన్నెఱుంగఁడు కన్న ♦ తాతల్లై కడపట
ముట్టఁ జుభవశత ♦ మూలకున ఘన

ఆ॥ దీనశుభము లేదు ♦ దివ్యకీర్తియు లేదు
జగతిఁ బుట్టి పుట్టి ♦ చచ్చి చచ్చి
పొరల నేల మనకు ♦ బుట్టని చావని
త్రోవ వెదకికొనుట ♦ దొడ్డబుద్ధి. కావున

ఆ॥ విషమ మనస్కులైన ♦ విబుధాహితులతోడి
మైత్రి వలదు ముక్తి ♦ మార్గ వాంఛ
నాదిదేవు విష్ణు ♦ నాశ్రయింపుఁడు ముక్త
సంగ జనుల గూడి ♦ శైశవమున॥

ఆ శ్రీమన్నారాయణుని కంటె వేఱొక దైవము లేదు. రాక్షసులకు శ్రీహరి భక్తి శక్యము కాదని మీరు తలంపవలదు. పరమేశ్వరుఁడగు శ్రీహరియు దయజేయును సమభావముగలవాఁడు. ఆతనిని భజించినవారిని వాఁడు వీడక నిరంతరమును రక్షింపుచుండును. శ్రీహరి భక్తి తత్పరులైనవారికి శక్యముగాని కార్యమేమియు నుండదు. ఏది! ఒక్కసారి మనమందఱము శ్రీహరి నేకకంఠముతో స్మరింతము. శ్రీమద్రమారమణ గోవిందో హరి. [అందఱును నట్లందురు]

చిత్రి.— ప్రశంసనీయుఁడా! దైత్యరాజనందనా! నీ వాక్యములు మమ్ము కృతకృత్యాత్ముల పరిపూర్ణులఁగాఁ జేయుచున్నవి. భగవంతుఁడగు హరి యందు భక్తినిలచుటకు మార్గమేమి?

ప్రహ్లా.— మిత్రమా! మంచిప్రశ్న మడిగితివి. సాధుజనులతో మైత్రియు హరికథలవినుటయు, శ్రీహరినామకీర్తనంబును, శ్రీమన్నారాయణ చరణధ్యానమును, సర్వభూతముల యందును సమభావముంచుటయు, మొదలగునవి భాగవతధర్మములు. దీనికి చిత్తమే మూలము. మనబుద్ధిని మనము చలింపనీయక పదిలపఱచుకొనవలయును. శ్రీమన్నారాయణుఁడు సకలప్రాణి హృదయంబుల యందును నంతర్యామియై యుండును.

గీ॥ దానవదైత్య భుజగమ
మానవగంధర్వ సురసమాజములో ల
క్ష్మీనాథు చరణకమల
ధ్యానంబున నెవ్వఁడైన ధన్యతనొందున్॥

కం॥ చిక్కఁడు వ్రతములఁ గ్రతువుల ।
జిక్కఁడు దానములశౌచ ♦ శీలతపములం ।
జిక్కఁడుయుక్తిని ♦ భక్తిని ।
జిక్కినక్రియ నచ్యుతుండు ♦ సిద్ధము సుమీ ॥

భక్తిమార్గమునను మనము శ్రీహరికృపకుఁ బాత్రులమైనట్లు మఱి యొక విధమునఁగాఁజాలము. మిత్రులారా! వినుఁడు.

సీ॥ సంసారమిదిబుద్ధి ♦ సౌఖ్యముగుణకర్మ,
గణబద్ధమజ్ఞాన ♦ కారణంబు ।
కలవంటి దింతియు ♦ కానినిక్కముగాదు,
సర్వార్థములు ♦ మనస్సంభవములు ।
స్వప్నజాగరములు ♦ నేనుములుగుణశూన్య,
డగుపరమునికిగు ♦ ణాశ్రయమున ।

భవవినాశంబులు • వాటిల్లినట్లు గాను,
బట్టిచూచిన లేవు • బాలలార

తే॥ కష్టకృత్త్రిగుణాత్మకములైన • కర్మములకు।
జనకమై వచ్చునజ్ఞాన • సముదయమును।
ఘనతరజ్ఞానవహ్నిచే • గాల్చిపుచ్చి।
కర్మవిరహితులైహరి • గనుటమేలు॥

మీరందఱును శ్రీహరిభక్తితత్పరులై సౌఖ్యముల గనుడు.

శంబ — ప్రహ్లాదా! నీ బోధను మేము వినుచుంటిమి. ఇంతటినుంచి నీవు శిష్యులమై హరిభక్తితత్పరులమై యుండెదము.

ప్రహ్లా — మనగురువులు తమకు బోధించిన తెఱంగున జెప్పెదరుగాని శ్రీహరిం జేరు తెరవు జూపరు.

కం॥ ఆనందము మనము హరిం తి
బాడుదమే ప్రొద్దు విష్ణు • భద్రయశంబుల్
వీడుదము దనుజసంగతిఁ
గూడుదము ముకుంద • భక్తకోటిని సూటిన్॥

కం॥ విత్తము సంసృతిపటలము
వ్రత్తము కామాది వైరి • వర్గంబులనే
డిత్తము చిత్తము హరికిని
జొత్తము నిర్వాణపదము • శుభ మగు మనకున్॥

రండు - మనమందఱమును గలసి హరిసంకీర్తనము.
(అందరును శ్రీహరిని బాడుచుందురు.)

(చండామార్కులు ప్రవేశము.)

చండా---[ఎదుటఁజూచి తనలో] ఏమిది! ఈ హరిభజన! ఈప్రహ్లాదుడు తాను హరిభక్తుఁడగుటయే గాక, సహపాఠుల చిత్తములఁగూడ ద్రిప్పివేసినాడు. అన్నా! ఎంతమోసముగలిగినది- ఇప్పుడు నేనేమి సేయుదును? [ఆలోచించి] భయపడ్డి [మాటలాడక-సమీపించి] ఏమిది! ఈగగ్గోళము.

శంబ— ఇది హరిభజన గంద్రగోళము.

చండా— ఏమంత నిర్భయముగాఁ బలికెదవు. మీయల్లరివాని పాఠములఁ జదువుటకుఁ గూర్చుండుఁడు.

చిత్ర— మీచదువు కూడ సరసము లేక. మీరుచెప్పుచదువులో నొక్కటియు సార్థకములేదు ఇదిగో! మాకు ప్రహ్లాదుఁడు చెప్పినాఁడు. [ఇదిగో! మీరుచెప్పిన గ్రంథములు- [పారవేసి శంబరునిఁజూచి] శంబరా! ఈమనసుతో మన కేమియున్నది. రమ్ము మనము హరికీర్తనసలుపుదము.

[పాటపాడంగా నందరును పాడుదురు.]

చండా— [తనలో] శ్రమియించి దాసమునఁ బడినది. ఇఁక వీరు నామాటలను వినువారుకారు [ప్రహ్లాదునిఁజూచి] ప్రహ్లాదా! ఈ యల్లరియంతయు నీమూలముననే కలిగినది. నీవు చెడిపోవుటయేగాక వీరినందఱను విష్ణుభక్తులనుఁ జేసి దైత్యవంశాచారమును మఱపించితివి. ఇఁక నీవార్త నీతండ్రికిఁ జెప్పెదను.

చిత్ర— శ్రీహరిభక్తులమగు మమ్మెవ్వరును నేమియు సేయఁజాలరు. మీరుగూడ మాతోఁ గలిసి హరిఁ గీర్తింపుఁడు. రండు.

చండా— (తనలో) నేనింత కఠినముగా సంభాషించినచో వీపుబుద్ధిగూడ జేయుదురు. (ప్రహ్లాదునిఁజూచి) ప్రహ్లాదా! నిన్ను నీతండ్రియొద్దకు రమ్ము. నీకు బుద్ధి చెప్పుటకు మాకు శక్యముకాదు. రమ్ము.


ప్రహ్లా— గురువర్యా! ఆజ్ఞననుసరించుచున్నాను.

(గురువెంట నిష్క్రమించును.)

చిత్ర— మిత్రమా! శంబరా ఈ సంగతి యెఱిఁగి దానవేశ్వరుఁ డేమిసేయునోకదా!

శంబ— వెఱ్ఱివాఁడా! ఇదివరకు నేమి చేయఁగలిగెను. శూలములచేఁ బొడిపించినను, గజములచే త్రొక్కించినను, సర్పములచే గఱపించినను జయింపలేక మన ప్రహ్లాదునాతని క్రూరకార్యము లేవియుఁ బనిసేయవు. మనముఁగూడ బోయి రహస్యముగ నేమిజరుగునో చూతము రమ్ము. (నిష్క్రమింతురు.)





ప్రహ్లాద.

చతుర్థాంకము.

రంగము:—హిరణ్యకశిపుని మందిరము:—ప్రవేశము.

హిరణ్యకశిపుఁడు - హయగ్రీవుఁడు.

హిర—మంత్రీ! హయగ్రీవా? నాకుమారుఁడగు ప్రహ్లాదునకీబుద్ధి యెట్లాగు గలిగెనోగదా! ఎంత దండించినను నాతని శరీరమించుకంతయు నొవ్వకున్నది. ఇందుల కేమికారణమో యూహింపఁజాలకున్నాను. ఎంతచెప్పినను మన విరోధియగు హరిని స్మరించుట మానఁడయ్యె. ఈతని చిత్తము హరినుండి మరలించుటకు ద్రోవఁగాన్పింపదయ్యెను.

హయ—దేవా! నాకును విచిత్రముగనే తోచుచున్నది. అయినను చండామార్కులు మఱల నాతనిం దోడ్కొని తగువిధంబున బోధింపుదుమని చెప్పియుండిరిగదా!

హిర—ఏమిచేయుదునో! శుక్రాచార్యులవారు వచ్చునంతవఱకు నేనైనఁ జెప్పి, యతనిమతమును ద్రిప్పుదునని తోడ్కొనిపోయిరి. అయినను నొకసారి వారిని గుమారునిఁ దోడ్కొనిరమ్మని పిలువఁబంపెదను. [ప్రక్కంజూచి] ఓరీ! సేవకా! [illegible] త్వరముగఁ బోయి ప్రహ్లాద సమేతముగాఁ జండామార్కులను దోడ్కొనిరమ్ము.

సేవ—[నిష్క్రమించి వెంటనేఁ బ్రవేశించి] దేవా! నేను వారికి దేవరయాజ్ఞఁ దెలుపకమునుపే ప్రహ్లాదుని వెంటబెట్టుకొని వచ్చుచున్నారు.

హిర—కుమారుఁడు నీతికుశలుఁడై యుండెన ఫును—

(ప్రహ్లాదునితో చండామార్కులు ప్రవేశము.)

చండా—[ప్రహ్లాదునితో] ప్రహ్లాదా! నీవు నామాటవిని శ్రీహరిభక్తి వదలెదవా లేదా! ఇక మీతండ్రితోఁ జెప్పవలసినదేనా?

ప్రహ్లా—గురువరా! మీకు పెద్దలును, నాకుఁ బూజ్యులును నగుటచే మీ మాటకెదురాడఁజాలను. సర్వసన్తాపహారణమును, సకలసౌభాగ్యప్రదమును, ముక్తిమార్గమును నగు శ్రీహరిభజనము మానుమని చెప్పుటకు మీచిత్తమెట్లు సమ్మతించినది. మాతండ్రితోఁ జెప్పెదనని నన్ను బెదరింతురేల? ఇంతకుమున్ను ననేకవిధములఁ జేసినదానివలన నేమయ్యెను? నాప్రాణములు పోయినను సమ్మతించెదనుగాని శ్రీహరి భక్తి వర్జించుటకుమాత్రము సమ్మతింపను.

చండా—కానిమ్ము. దీనికి ఫలమనుభవించెదవుగాక! రమ్ము.

[హిరణ్యకశిపుఁడు సమీపించును.]

హిర—ఓహో! చండామార్కులా! దయచేయుఁడు. ప్రహ్లాదుని నీతికుశలునిగాఁ జేసి తోడితెచ్చినారు బోలు.

చండా—దానవేశ్వరా! మేమంతటి భాగ్యమును నోచుకొనలేదు.

హిర—ఏమీ! ప్రహ్లాదుఁడు హరిభక్తిని వర్జింపలేదా?

చండా—దైత్యకులాధీశ్వరా! ఆ మాట వినిపించుటకు మాకు సిగ్గగుచున్నది.

హిర—మహాత్ములైయున్న నా కుమారుఁడు మీ బోధలు చెవినిఁబెట్టలేదా? ఆ సంగతి యేదో వినుటకు నా డెందము తొందరపడుచున్నది.

చండా—దైత్యేశ్వరా! ఏమని చెప్పుదును. నీయాజ్ఞఁబూని కుమారుని దోడ్కొనిపోయి నా శక్తివంచన లేకుండ సమస్తశాస్త్రములను జెప్పితిని. ఏమియుఁ బ్రయోజనము లేకపోయెను. ఈతఁడు హరిభక్తుఁడై యుండుటయే గాక తోడిబాలురకెల్ల హరిమహిమం బుపదేశించి వారినందఱను గూడఁ ద్రిప్పివేసెను. పాఠశాలయందే బాలుఁడును నా మాట లాలించుటలేదు. తమ తమ గ్రంథముల

న్నియుఁ బారవేసి యందఱును శ్రీహరి భజనమానఁ దనుచి స్తోత్రముఁ
గీల్కొల్పి యొప్పుచున్నారు. ఇఁక నే నితని కేవిధమైన విద్యయుఁ
జెప్పఁజాలను. నీ చిత్తమెట్లున్న నట్లు సేయుము.

కం॥ చొక్కపు రక్కసికులమున
వెక్కురు జన్మించినాఁడు • విష్ణునియందున్
నిక్కపు మక్కువవిడునా
డెక్క డిసుతుఁ గటి రాజ • సేవ్యావర్త్తీ॥

ఆహా! చందన వనమునఁ గంటకచెట్టు చందమున నీతఁడు భవత్కులమున జన్మించినాఁడు. నీవే యితనిని జక్క జేయవలయును.

హిర — (కోపముతోఁ బ్రహ్లాదునిజూచి) ఓరీ! కులధ్వంసకా! నీవు హరిభక్తుఁడవై యుండుటయేగాక యీ దైత్యబాలకుల కందఱకును గూడ నిది యుపదేశించితివా? మునుపే యిట్టి నుడుల బ్రాణములతో మననియరాదు. నీకెవ్వఁ డడ్డువచ్చునో చూచెదఁగాక! నా యాదేశమునఁగాని సూర్యుఁడు మింటఁ జరింపఁడు. నా కనుకూలుఁడై సర్వకాలములయందును వాయుదేవుఁడు వీచుచుండును. మత్ప్రతాపానలంబునకు భయంబొంది వహ్ని వేఁడిగా నగ్ని వెలుఁగుటకు వెఱచుచుండును. నాయాజ్ఞ లేనిదే కాలుఁడు ప్రాణులను జంపుటకు భీతిల్లుచుండును. త్రిలోకాధినాథులగు మహేంద్రాదులు నాయెదుటఁ దల నెత్త వెఱచు. యక్షకిన్నరకింపురుష గంధర్వాదులెల్లరును నాకు సేవకులై నామందిరమున నూడిగంబుల సల్పుచుందురు. వేయేల! సకలలోకములును నాకు భయమందుచుండును. అట్టిచో నీ వేల నాకు భయమందవు. లోకపాలకులెల్లరును నాకు విరోధులయ్యును నాయాజ్ఞను భంగముసేయుటకు భీతిల్లుచుందురు. అట్టియెడల నీవు మదీయాజ్ఞోల్లంఘనము సేయఁగలిగితివి?

శా॥ కంఠక్షోభముగాఁగ నో త్రిలిమహా • గాఢంబుగా డింభ నై ।
కుంఠుం జెప్పెద వడ్డ యుండుమనుచున్ వై • కుంఠుండు వీరవ్రతో ।

త్ర్యంబకాబ్ధుఁ డేని నేవనుపులన్ ♦ ఖాదింపదంచున్ గదా ।
గుంతీపుత్రుల కానఁ రాదిదె ప ♦ ఘోరావస్థోచితికిన్ ॥
శా॥ ఆచార్యోక్తము గాక బాలుఁ డకటా ♦ యీ సక్తి బుట్టించినీ ।
వాచాలత్వము జూపి విష్ణునుతియున్ ♦ వర్ణించి మద్దైత్యవం ।
శాచారంబుల నీవు సేయుదువుగా ♦ ధాత్ర్యంగుల ద్రోహివై ।
నీచుం డా పుట మేల చంపినవాఁ డున్ ♦ నిర్ఘోషమున్ జేసిరన్ ॥
కం॥ దిక్కులు గెలిచితి నన్నియు ।
దిక్కెవ్వఁడు రోరి నీకు ♦ దేవేంద్రాదుల్ ।
దిక్కుల రాజులు ♦ వేఁడగ ।
దిక్కెఱుఁగక నోరెత్తుదువిటు ♦ దిక్కెవ్వఁడు నీకున్ ॥

ఓరీ! దుష్టబుద్ధీ! మూఁడు లోకముల యందును నన్ను మించిన బలవంతుఁ డెవ్వఁడును లేఁడు. నీ వెవ్వని బలమును నమ్ముకొని నాకుఁ బ్రతి ఘటించెదవు?

ప్రహ్లా — తండ్రీ! నీవు శాంతించుము. యీ యకారణ కోపమును మానుము. బలవంతులకును, బలహీనులకును, నాకును, నీకును, బ్రహ్మాదులకును, నెవ్వఁడు బలమై యుండునో యతఁడే నా బలమని నమ్ముము. దిక్కుగలవారికిని లేనివారికిని కూడ నెవ్వఁడు దిక్కై యుండునో యా మహాత్ముఁడే నా దిక్కని యెఱుంగుము.

సీ॥ కాలరూపంబులఁ ♦ గ్రమవిశేషంబుల,
నలఘు గుణాశ్రయుండయిన ♦ విభుఁడు ।
సత్త్వబలేంద్రియ ♦ సహజప్రభావాత్ముఁ,
డై వినోదంబున ♦ నఖిలజగము ।
గల్పించు రక్షించు ♦ ఖండించు నవ్యయుఁ,
డన్నిరూపములందు ♦ నతఁడు గలఁడు ।
చిత్తంబు సమముగాఁ ♦ జేయుము మార్గంబు,
దప్పి వర్తించుచి ♦ త్తంబు కంటె ।

ప్రహ్లాద నాటకము.

తే॥ వైరులెవ్వారు చిత్తము ♦ వైరిగాక!
చిత్తమును నీకు వశముగా ♦ జేయవయ్య!
మదయుతాసుర భావంబు ♦ మానవయ్య!
యయ్య నీమ్రోల మేలాడ ♦ రయ్య జనులు॥

తండ్రీ! నీవు సమస్తలోకములను జయించితినని పలికియుంటివి. నీ చిత్తమును మాత్రము గెలువలేకపోయితివి. నిన్ను బంధించిన కామక్రోధ లోభ మోహ మదమాత్సర్యములను నాల్గు శత్రులను గెలువజాలితివేని భూతలమున నీకొక విరోధియుండడు. కావున నీవాగ్రహమును విడిచి నాయందు వాత్సల్యముంచి క్రోధమును జపుకొని, కర్మబంధములం దెగగోసి సర్వభూతసమత్వముబూని, సంసారమును జయించి శ్రీమన్నారాయణ చరణారవింద ధ్యానంబునం గాలముగడుపుము.

హిర—(కోపముతో) ఓరీ! నక్తంచరవంశ నాశకా! చావునకుం దెగించి నాతో బ్రతివచనము లాడుచుంటివి.

శా॥ నాతో డంబ్రతిభాషలాడెదు జగ ♦ న్నాథుండ నాకంటెనీ!
భూతశ్రేణికి రాజు లేడొకడు సం ♦ పూర్ణప్రభావోన్నతిన్!
భ్రాతంజంపిన మున్ను నే వెదకితిం ♦ బల్మారు నారాయణుం!
డేతద్విశ్వములోన లేడుమఱి వా ♦ డెందుండురా దుర్మతీ॥

దురాత్మా! ఆ శ్రీహరి యెక్కడనుండును. వాని రూపమెట్టిది. వానిజాడ దెలుపుము. వానిని నిన్నును గూడ జక్కడెచెద.

ప్రహ్లా—తండ్రీ! చక్కని ప్రశ్నమడిగితివి. (హరిందలంచి) ఓ! కేశవా! నారాయణా! మాధవా! నావందనములం గైకొనుము. (తండ్రిం) జూచి.

మ॥ కలడంభోధిగలండుగాలి, గలడా ♦ కాశంబునం గుంభినిం!
గలడగ్నిన్ దిశలంబగళ్ళ నిశలన్ ♦ ఖద్యోత చంద్రాత్మలన్!
గలడోంకారమునం ద్రిమూర్తుల ద్రిలిం ♦ గవ్యక్తులందంతటం!
గలడీశుండు గలండు తండ్రి వెదకం ♦ గా నేల యీయాయెడన్॥

దైత్యేశ్వరా! ఇందుండెను, అందు లేడని సందేహింపనవసరము లేదు. ఎందు జూడవలెనని తలంచిన నందుండును.

హిర—[ఆసనమునుండి దిగివచ్చి ప్రహ్లాదుని హస్తమునుబట్టుకొని]

కం॥ డింభక సర్వస్థలముల।
నంభోరుహనేత్రుఁడుండు ♦ ననుచుమిగులసా।
రంభంబునఁ బలికెదవీ।
స్తంభంబునఁజూపఁగలవె ♦ చక్రిన్ గ్రక్కన్॥

నీవు చెప్పినట్లీ స్తంభమునఁ జూప వేని నీశిరముత్రుంచెద, అప్పుడా తఁడువచ్చి నిన్ను రక్షించునేమో చూచెద, ఏమి! చూపెదవా?

ప్రహ్లా—(హరినుద్దేశించి తనలో) హే! లక్ష్మీకళత్రా! వైకుంఠనాథా! నాతండ్రివాక్యముల నీవు వినుచుంటివా! భవద్భక్తుఁడనగు నాపైఁ జలమూని నిన్నీ స్తంభమునఁ జూపుమని పలుకుచున్నాఁడు. నీచరణసేవకుఁడనగు నాయందుఁ గృపవహించి యీ స్తంభమునుండి వెలువడి మాతండ్రికి నీదివ్యమంగళవిగ్రహసందర్శనమిచ్చి యాతని యజ్ఞానమును బాపుము. నీవే నాకు దిక్కు. నీవే నాకు శరణము. నారాయణా! శేషశయనా! రక్షింపుము. రక్షింపుము.

హిర—ఏమిరా! మాటలాడవు.

ప్రహ్లా—తండ్రీ! ఈ స్తంభమున నీవు శ్రీహరిఁ జూడఁదలంచెదవా? నీకోరిక దీర్చుకొనవచ్చును.

శా॥ అంభోజాసనుఁడాదిగాగ దృణప ♦ ర్యంతంబు విశ్వాత్ముఁడై
సంభావంబున నుండు ప్రోడవిపుల ♦ స్తంభంబునందుండఁడే
స్తంభాంతర్గతుఁడయ్యు నుండుటకు నే ♦ సందేహముల్ లేదు ని
ర్దంభత్వంబున నేడుఁగాననగు ప్ర ♦ త్యక్షస్వరూపంబునన్॥

హిర—[కోపముతో] ఏమీ! అట్లనా! కానిమ్ము. ఇందుఁజూపుము.
[స్తంభమును దన్నును.]

ప్రహ్లా—శ్రీహరీ! రక్షింపుము.

(స్తంభములో.)

అరే! దురాత్మా! దైత్యవంశాధమా! నాకు నత్యంతభక్తుఁడగు ప్రహ్లాదుని హింసింపుచుంటివా? ఇదిగో నీమరణమాసన్నమైనది. (స్తంభమును బద్దలుజేసి యివ్వలకువచ్చును.)

హిర — (ప్రహ్లాదునిచూచి) భళిరా! కుమారా! ఇప్పుడుగదా నీవిత్తగు నాకుఁ దెలిసినది. ఎవ్వనిని చూపింపలే యిట్టిహాని జూపితివి. ఇఁక నాపగఁజక్కడించెదగాక! [తనలో]

ఉ॥ తెంపున బాలుఁడాడిన సు ♦ ధీరత సత్యగతత్వము ప్రతి
ష్ఠింపఁదలంచి యిందు నర ♦ సింహశరీరము దాల్చిచక్రి శి
క్షింపఁగవచ్చినాఁడు హరి ♦ చేమ్మృతియు న్దలఁతున్నైన నా
సొంపును పెంపునందఱును ♦ చూడఁజరింతు వచింతు నిత్తరిన్॥

[నరసింహమూర్తి కెదురగును.]

నర — అరే! దైత్యకులాధమా! అరే! విష్ణుద్వేషి!

[హిరణ్యకశిపుని బట్టుకొని తొడలపైఁ బెట్టుకొని వధించును.]

[తెరవాలును]

పూర్ణము.



అనుబంధము.

[సనకుడు]

హరినిజూడగ - నరుగుదెంచిన మమ్మాగితివే
వారింతువేల - బోరింతువేల - కారణములేక ॥హరి॥
భూసురులము - తాపసాగ్రేసరులము
దోషరహితులము - నిష్కాములము॥ హరి॥

[జయుడు]

వలదు-వలదు-పోవలదు - నామాటదలపుడీ॥
లలితచరిత్రుడు - లక్ష్మీకళత్రుడు॥
లలనతోడనసం - భాషింపుచునుండెను ॥వ॥
మేరమీరిపోవు - టదిమీకును ధర్మమే
ధర్మాధర్మములెఱిగిన - ధన్యులుగారే ॥వల॥

[సనందనుడు]

చాలుచాలుమీమాటల - సరణినాపుడింకన్
లోలుపకునుమాకును - భేదములేదు నిశ్శంక ॥చా॥
కోరికలేకలేమియు - లేకనుత్రి
ధరుగానగబోయెదు - మమ్మిట్లు
వారింతురె - గారింతురె ॥చా॥

[సనకుడు]

పిన్నపెద్దల - భేదమ్మరయక
వన్నెవాసిదొరిగి యిట్లాగితివి॥
వారించినకారణమున - ధారుణిమీరలు రాక్షస

వంశమునందున - ప్రావిర్భవ మందెదవుగాక ॥పి॥
మునులతపోమహిమలు మూఢులైనమీకు
మనమున దెలిసెనా - ఫలితముగాంటిరె ॥పిన్న॥

(శ్రీహరి)

ధన్యుడనైతిగదా - తాపసులారా నే ॥
మాన్యతకెక్కెను - మామక జన్మము
మానులారా - మీరాకచే ॥ధ॥
మీపదరజమిటు - బగుప్వట చేతన
నాపురమెల్లను - పావనతవహించె ॥ధ॥

[సనకుడు]

నిగమాంతవేద్యా - నిన్ను బొగడదరమా ॥
అగణితగతి - నందఱ సనుదృష్టి
మిగులకృపంగోడ - సాకుచునుందువు ॥ని॥
నీమాయదెలియలేరు - నీరజాసనాదులైన
భూమిని నిన్ను బోలిన - దైవమింకొకడు లేడు ॥ని॥

[హిరణ్యాక్షుడు]

మునీంద్ర చంద్ర నారదా - నాసంకల్పము వినుమా॥
మూడులోకములనే - వాడజూచిన నను గెల్చెడు
వాడొకడైనను లేడు - బలవంతుడు హరియట
వానినిదాకగ - వైకుంఠంబునకేగెద ॥మునీం॥

[నారదుడు]

భళిభళీ - నీబలమునకే నెంతయు సంతసించితి ॥భ॥
నీతో బోరగు నీడగు - వాడా హరి

సందేహం - బిసుసంతయు లేదు ॥భ॥
వైకుంఠమందిపుడాతని - పురమున లేడు
కిటిరూపంబున రసాతల - మునసుండెగా ॥భ॥
నీవటకేగిన నిన్నత - డెదిరించుగా
నీకరముల - కంహారిని దీర్చగా ॥భ॥

[హిరణ్యాక్షుడు]

సూకరమవై - నాకుభీతిల్లి
ప్రాకటముగ - నిందుడాగితో ॥సూ॥
నీకు ధైర్యమున్న - నిలువుమిపుడు రణములోన
బోరాడుచు - బరిమార్చెద - యసురులకు ముదముగూర్చెద ॥

[హిరణ్యకశిపుడు]

ప్రణుతిగైకొనగదయ్య - భారతీపతీ ॥ప్ర॥
ఆశ్రితవత్సలుడవని - యతిముదమున ని
న్నాశ్రయించితిని - మించి - విరించీ ॥ప్ర॥
వరములొసగ నీకు - వాంఛయుండిన
కరుణదలిర్పగ నా - కోరినవరములనొసగుము ॥ప్ర॥

[బ్రహ్మ]

వత్సా లెమ్మా - నీ కోరినవరములనొసగెద ॥వ॥
యుత్సాహంబున - సత్కార్యంబుల జేయుచు
సుజనహితుడవై శోభిల్లుచు - యశముగనుము ॥వ॥
వరములగల్గినబలముచేను - గర్వాపక
ధరణీతలమును - బాలింపుము ॥వ॥

[హిరణ్యకశిపుడు.]

ఆనందమాయెగా - బ్రహ్మానందమాయెగా - పరమానందమాయెగా
నీయమూల్యకరుణచే - నిట్టివరములగంటి - మిగులకృతార్థగంటి
భూమియందు - చిరతరకీర్తిగంటి॥ ఆ॥
భువిని నన్ను బోలిన - పుణ్యమూర్తి లేడుగా - నీదయారసమునకు
పాత్రుడనై యెగడు - నాకు నేనాట తల నెనగలుగునే॥ ఆ॥

[హిరణ్యకశిపుడు.]

తనయా వినయగుణా - భరణాయుతురమన్నా॥
తనయుల పలుకులు - జనకుల కెంతయు
మనమున మోదము సించునుగా॥ త॥
గురువులు చెప్పిన దంతయు
చిరమోదంబున పఠియించితివా॥ త॥
చదివిన చదువులలో మేలగు
చదు వేదని నీ మదికి దోచెను॥ త॥

[ప్రహ్లాదుడు.]

గృహమనునూతిని - గూలక॥
యిహపరములకై - శ్రీహరిని భజించుట
మేలని నామదికి - దోచెను తండ్రీ॥ గృ॥
సతిసుతహిత - బాంధవతతి
సతతవటంచును - దలచుచు॥ గృ॥

[హిరణ్యకశిపుడు.]

ఈమతి - సుతా - నీకెవరు బోధించిరి॥
మనకు విరోధి - మాధవు నామము - మతిదలచెదవే॥ ఈ॥

తెలియక పలికితి - తెలిపితివి నుమా
పలుకకుమిక నన్నడు - శ్రీహరి నామము ను॥ తె॥

[ప్రహ్లాదుడు.]

పగలుబోధించిన - పట్టుబడదు హరిభక్తి॥
పుట్టుకతోడనె పుట్టిన తనువున శ్రీ - పుండరీకాక్షుని భక్తి॥ పగ॥
అఘరహితము - ముక్తికి మార్గము . . .
సకలసుఖప్రదము - సంపదలకాకరము - యీ భక్తి ॥పగ॥

[హిరణ్యకశిపుడు.]

గురువరా ! కొమరుని - నీతికుశలునిగా జేయగదే॥గు॥
కులవిరుద్ధము - యీ హరిభక్తి వి
దలపకయుండెడి - విధము నరసి॥గు॥
దైత్యకులమున - దుష్టుడు జనియించెను
దైత్యహరుని నామము - స్మరియించెను॥ గురు॥

[హిరణ్యకశిపుడు]

చదివితివా - శాస్త్రంబుల నెల్లను॥
చదివినదానిలో - పద్యమొకటి చదివి ।
యర్థము భాషింపుము - మోదమునింపుము ॥చ॥
చదువునమర్మము లరసితివా ।
కర్మతుడవై - కీర్తినిగొందువా ॥చ॥

[ప్రహ్లాదుడు]

మర్మ మరసితి చదువులలో దయా
కర్మత శ్రీహరిభజనమున మానవుడు ధన్యుడగునని॥ మ॥
హరిభజనమునకు మించినది లేదని।
పరువడి శాస్త్రములు ఘోషింపగ॥ మ॥

[హిరణ్యకశిపుడు.]

మానవా హరిభక్తి — తనయామానవా॥
మానక శ్రీహరి — నూచితైనమని।
మానసమున దలచుచు — మఱి మఱి పొగడుట॥మా॥
యసురమర్దనుడతడు — అతివిరోధిమనకు।
వాసిగ నతనిని బొగడుట॥మా॥

[ప్రహ్లాదుడు.]

తగదు తగదిట బలుకుటతగు నే తండ్రీ॥
ఆద్యంతరహితుడు - అమలగుణుడు
అప్రమేయుడు హరినివిన వృథుల చెప్పుట॥త॥
అతని మహిమంబులు — అవనిలో పొగడగ।
అజునికైనను శేషాహికైనతరమే॥త॥

[హిరణ్యకశిపుడు.]

హరిజాడను దెలిపెదవా బిర బిర నీవా ॥హరి॥
హరికై వెదకితి - యెందునుగనిపింపడు।
వరతమ్ముని దునిమిన యా ॥శ్రీహ॥
అతనిజాడ దెలిపితివేని।
అతిముదమున నతనినిగూల్చి యసుర।
తతి కానందము నింతెద॥హరి॥
ఎందుగలడే రూపంబుననుండును।
ఏక్రియవర్తించునుయా॥హరి॥

[ప్రహ్లాదుడు.]

ఇందుందును - నందుండడటంచును।
సందేహింపకుతండ్రీ యాహరి॥

ఎందుజూచిన నందేయుండును।
నానందముతోడను జూడగవచ్చును॥ఇం॥
సకల భూతములయందును - చక్కగ వెలిగెడి
హరి - పుణ్యచరిత్రుడు॥ఇం॥

[ప్రహ్లాదుడు]

సమయమిదేనను - సరగున బ్రోవగ - శ్రీహరి॥స॥
నినుమదిదలంచిన - ననుజనకుడు।
ఘనముగదండింప - గడంగెను ॥స॥
దిక్కులేరెవరు నీవే - దిక్కు - అఖిల।
జగములకు - దిక్కగువాడా - మొక్కెద ॥స॥

[ప్రహ్లాదుడు]

హరినిజూపుమంచు న - సురనాథుండు।
బరువడినను - బాధింపుచుండెను - మనుజవరా ॥హ॥
మొరవిని నను - బ్రోవగనీశుభదర్శనము।
జనకునకొసగి - కల్మషరహితుని జేయగదే॥హ॥
సకలభూతములయందు - సమతనుండెడినీవు।
నాదుమాటనిల్ప సరగరమ్ము॥హరి॥

[ప్రహ్లాదుడు]

దేవాదిదేవదేవా - దివ్యప్రకాశా
శరణంటిగావవే - దయాసాంద్రా ॥దేవా॥
దనుజభటుల బాధలకు - తాళకుంటి
మనసిజజనకనన్ను - మన్నించవే కృప ॥దే॥

రామనారాయణ, కవులు రచియించినది.

ద్రౌపదీవస్త్రాపహరణము.

(5 అంకముల నాటకము)

దీనిని మృదుమధుర శైలిని నాటకముల ప్రదర్శించువారికెంత యుననుకూలముగ వ్రాయబడినది. ఇందు రాజమండ్రి చింతామణి థియేటరు యాక్టరగు అల్లక చంద్రశేఖరముగారిచే రచియింపబడిన 86 కీర్తనలుగలవు. చదివితీరవలెను.

ఇప్పటికి 3 వేలప్రతులు అమ్ముబడినవి. కొద్దిప్రతులు మాత్రముగలవు. వెల, 1-0-0



క్రొత్తనాటకము! చక్కనిప్లాటు! మంచికీర్తనలు!!!

మదనసాయక నాటకము

(అల్లంశెట్టి అప్పయ్యకవి విరచితము)

చదివి తీరవలెను.

ప్రదర్శనానుకూలము.

నేడే పుస్తకమునకు వ్రాయండి.

కాపీరైటు రిజిష్టర్డు

వెల, 0-12-0

శ్రీసీతారామాంజనేయ బుక్కంపెనీ,

బుక్కు సెల్లర్సు.

బెజవాడ.

14.9.95